18 సూర్య www.suryaa.com
18 వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
ఆదివారం 16 ఫిబ్రవరి 2025 పేజీలు : 14

## గిరిజనాభ్యున్నతికి జీవితాన్నే త్యాగం చేసిన ఆరాధ్యులు సంత్ సేవాలాల్



- సేవాలాల్ జయంతోత్సవాన్ని విజయవంతం చేసిన గిరిజనబిడ్డలు, వివిధ పార్టీలు, సంఘాల నాయకులందరికి కృతజ్ఞతలు
- ప్రభుత్వం తాండాలుగా వున్న గిరిజన గ్రామపంచాయతిలను రెవెన్యూ జి.పిలుగా మార్చాలి
- బంజారా లిపిని భారత రాజ్యాంగంలో పొందుపర్చాలి

ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దశరథ్‌నాయక్

2లో

# భోగ్ బండార్‌లో ఎమ్మెల్యే సబిత

- శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలు
- బంజారాల అభ్యున్నతికీ సేవాలాల్ ఎనలేని కృషి చేశారు... ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 15): మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లెనిన్ నగర్ రైతు బజారు పక్కన సేవాలాల్ బం జారా భవన్ నందు మిర్పేట్ అఖిల భారత బంజారా సేవా సంఘం వారి ఆధ్వ ర్యంలో శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలలో భాగం గా నిర్వహించిన భోగ్ బండార్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు మాజీ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. మిగతా 2లో

## అధికారుల అండతో జోరుగా ఇసుక దందా...!

- నిబంధనలు " మామూలు"గానే అధికారుల చర్యలు
- పగలు రాత్రి తేడా లేకుండా జోరుగా ఇసుక తరలింపు



నెంబర్ ప్లేట్ లేని ట్రాక్టర్‌లో ఇసుక తరలింపు

బొంరాస్‌పేట్, ఫిబ్రవరి 15 (మేజర్‌న్యూస్): బొంరాస్‌పేట్ మండలంలో అధికారుల కనుసైగల్లో, అండదండలతో ఇసుక దందా జోరుగా కొనసాగుతోంది. మండలంలోని కాకరవాణి ప్రాజెక్టులో ఉన్న అపార ఇసుక నిల్వలు అక్రమ ఇసుక వ్యాపారులు మూడు పువ్వులు, ఆరు కాయలుగా ధనార్జనే ధ్యేయంగా సొమ్ము చేసుకుంటున్నారు. మహంతీపూర్, దుప్‌చర్ల, దేవనూర్ వరకు ఇసుక నిల్వలు వారం, పది రోజుల్లోనే ఖాళీ అయ్యాయి. ప్రభుత్వం ఇటీవలే ఇందిరమ్మ ఇళ్లు, ప్రభుత్వ భవనాలు, ఆసుపత్రులు, బ్రిడ్జిల నిర్మాణాలకు కొడంగల్‌కు ఇసుక రవాణాకు అనుమతులు ఇస్తున్నా.. మిగతా 3లో

## బీజేఎంసీలో నీటి సమస్యలు తలెత్తకుండా యాక్షన్ ప్లాన్

- కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర




గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 15) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర అన్నారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయంలో శనివారం అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. మిగతా 2లో


### అడవుల రక్షణకు ప్రభుత్వం పని చేస్తుంటే...

## అక్రమార్కులకు ఫారెస్ట్ అధికారులు వత్తాసు

**మేడ్చల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 15) :** అడవుల రక్షణకు ప్రభుత్వాలు పనిచేస్తుంటే.. అక్రమార్కులు మాత్రం ధనార్జనే ధ్యేయంగా కలప తరలిస్తున్నారు. అటవీ శాఖ అధికారుల కంట పడకుండా ఈ చీకటి వ్యాపారం జోరుగా సాగుతోంది. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా హరితహారం కార్యక్రమాన్ని చేపడుతుంటే మరోవైపు అక్ర మార్కులు యథేచ్ఛగా చెట్లను నరుకుతూ కలపను అక్రమంగా రవాణా చేస్తున్నారు. మిగతా 3లో



## విద్యార్థుల విజయానికి కృషి, పట్టుదల క్రమశిక్షణ కీలకం



విద్యార్థులతో కలెక్టర్ ముఖా ముఖి


### - మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/కీసర, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 15): కృషి, పట్టుదల, క్రమశిక్షణతో ముందుకు సాగితే విజయం సాధించటం సులభమని, విద్యార్థులు భవిష్యత్తు లక్ష్యాన్ని నిర్దేశించుకొని అదే స్ఫూర్తితో విద్యను అభ్యసించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ సూచించారు. శనివారం కీసర మండలంలోని బోగారంలో గల మహాత్మా గాంధీ - జ్యోతిబా పూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ (బాలుర) స్కూల్ అండ్ జూనియర్ కాలేజీని కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడి, వారి చదువుపై ఆసక్తిని, భవిష్యత్తు లక్ష్యాలను తెలుసుకున్నారు.

**విద్యార్థులతో కలెక్టర్ ముఖాముఖి**

పదవ తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశమై, వారి అభిరుచులను అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో ఏ గ్రూపును ఎంచుకోబోతున్నారు. ఏ రంగంలో కెరీర్ నిర్మించాలనుకుంటున్నారు. మిగతా 3లో

# గిరిజనాభ్యున్నతికి జీవితాన్నే త్యాగం చేసిన ఆరాధ్యులు సంత్ సేవాలాల్





కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 15): గిరిజనాభ్యున్నతికి, హక్కుల సాధనకు అహర్నిషలు కృషిసల్పి తన జీవితాన్నే త్యాగం చేసిన ఆరాధ్యులు సంత్ సేవాలాల్ మహారాజ్ అని లంబాడహక్కుల పోరాటసమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు, కడ్తాల్ మాజీ జడ్‌పిటిసి, జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ అధినేత జర్పుల దశరథ్‌నాయక్ అన్నారు. సేవాలాల్ మార్గం గిరిజన బిడ్డలందరికి ఆదర్శప్రాయమని ఆయన పేర్కొన్నారు. సేవాలాల్ మహారాజ్ 286వ జయంతోత్సవాన్ని శనివారం కడ్తాల్ మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంతో పాటు మండలంలోని మైసిగండి సమీపంలోని సేవాలాల్ విగ్రహం ఎదుట నియోజకవర్గంలోని వివిధ మండలాల గిరిజన సంఘాల నేతలు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి దశరథ్‌నాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు వివిధ ప్రాంతాల గిరిజన నాయకులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా దశరథ్‌నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ జయంతిని ఘనంగా నిర్వహించిన గిరిజన బిడ్డలు, వివిధ పార్టీలు, సంఘాల నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. భారత ప్రభుత్వం బంజారా లిపిని గుర్తించి భారత రాజ్యాంగంలో పొందుపర్చేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గ్రామ పంచాయతీలుగా ఉన్న తాండలను రెవెన్యూ పంచాయతీలుగా మార్చాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కర్కల్‌పహాడ్ మాజీ ఎంపిటిసి సభ్యులు పాత్లావత్ లచ్చిరాంనాయక్, గిరిజన సంఘాల నేతలు జవహర్‌లాల్ నాయక్ లక్పతినాయక్, బలరాం నాయక్, నరేష్ నాయక్, హనుమ నాయక్, భీక్య నాయక్, కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడురు లక్ష్మీనర్సింహ్మారెడ్డి, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, ఎల్‌హెచ్‌పిఎస్ యువజన విభాగం రాష్ట్ర నాయకులు జైపాల్ నాయక్, వివిధ ప్రాంతాల గిరిజన నేతలు, తాండాల ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామాల్లో నీటి ఎద్దటి లేకుండా చూడాలి : ఎంపిడివో బాలశంకర్





మంచాల, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 15) : వేసవి కాలం దృష్ట్యా గ్రామాలలో నీటి ఎద్దటి లేకుండా చూడాలని పంచాయతీ కార్యదర్శులు, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎంపిడివో బాలశంకర్ సూచించారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఆదేశానుసారం పంచాయతీ కార్యదర్శులు గ్రామాలలో ప్రతి ఇంటికి వెళ్లి సక్రమంగా సర్వే చేపట్టాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శులు విధులపై నిర్లక్ష్యంగా వ్యవహరించకూడదని చెప్పారు. ఉపాధి పనుల్లో భాగంగా నర్సరీలలో మొక్కలకు ఉదయం, సాయంత్రం నీటిని అందించాలన్నారు. షేడ్ నెట్‌లు వేసి జర్మినేషన్ సక్రమంగా వచ్చే విధంగా చూడాలన్నారు. అన్ని గ్రామాలలో ఉపాధి హామీ పనులను ప్రారంభించాలన్నారు. గ్రామాలలో ఇంటి పన్నులు వంద శాతం పూర్తయ్యేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో ఎంపివో ఉమారాణి, ఆర్‌డబ్ల్యుఎస్ డిఈ రాజు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ ఈసీ, టిఏలు, ఎఫ్‌ఏలు తదితరులు పాల్గొన్నారు.

## దర్గా మెట్లకు సొంత ఖర్చులతో మ్యాట్: యూసుఫ్ ఖాద్రి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 15):మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ చైర్మన్ యూసుఫ్ ఖాద్రితన స్వంత డబ్బుతో పహాడిషరీఫ్ లోని బాబా షర్ఫుద్దీన్ దర్గా 365 మెట్ల పై మ్యాట్ వేయించారాని బాబా షర్ఫుద్దీన్ దర్గా కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ. పహాడీ షరీఫ్ దర్గా ఉర్సు ఉత్సవాల సందర్భంగా ఎండలు తీవ్రంగా ఉంటాయని, మెట్లు ఎక్కే భక్తుల కోసం ఇబ్బంది కలగకుండా, దర్గా మతవాల్లిలతో కలసి మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ చైర్మన్ యూసుఫ్ ఖాద్రి దృష్టికి తీసుకోని వెళ్లగా, అయన తన స్వంత డబ్బులతో మ్యాట్ వేయించారు. ఈ సందర్భంగా దర్గా కమిటీ సభ్యులు, గ్రామస్తుల తరపున యూసుఫ్ ఖాద్రికి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి : మున్సిపల్ కమిషనర్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 15):జల్ పల్లి మున్సిపాలిటీ, శ్రీరామ కాలనీలో ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ బి వెంకట్రామ్ అధికారులకు సూచించారు.జల్ పల్లి మున్సిపాలిటీ, శ్రీరామ కాలనీలో శనివారం స్థానిక కౌన్సిలర్ కే లక్ష్మీనారాయణతో కలిసి కమిషనర్ కాలనీలో పర్యటించి అక్కడి సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ. ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. కాలనీలో మురుగునీరు, మంచినీరు రోడ్లపై ప్రవహించకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వాటర్ లైన్ మెన్ రజినీకాంత్, మున్సిపల్ సిబ్బంది బి కుమార్ తదితరులు ఉన్నారు.

# సర్వేలో పాల్గొననివారికి అవకాశం..

మణికొండ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 15)ః తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కుల సర్వేలో పాల్గొనని వారికి మరోకసారి ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సూచన మేరకు మణికొండ మున్సిపల్‌ని ప్రజలు, ప్రజా ప్రతినిధులు రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు 16వ తేది నుండి 28వ తేది వరకు మణికొండ మున్సిపల్ కార్యాలయంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే కోరకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు ఉపయోగించుకొవాలని కొరారు.

# చికిత్స పొందుతూ ఎలక్ట్రీషియన్ మృతి

కొత్తూరు, మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 15): కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని వినాయక స్టీల్ కంపెనీ లో ఎలక్ట్రిషన్ గా పనిచేస్తున్న ప్రీతం కుమార్ (19) శనివారం ప్రమాదవశాత్తు సి టి సి నుండి పడి తీవ్ర గాయాలకు గురికాగా అంబులెన్సు లో ఉస్మానియా హాస్పిటల్ తరలించారు. కాగా ప్రీతం కుమార్ ను పరిశీలించిన అక్కడి వైద్యులు అతను అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారని కొత్తూర్ సి.ఐ నర్సింగ్ రావు తెలిపారు. ఈ ఘటనపై మృతుడి తండ్రి విద్యాధర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

# భోగ్ బండార్‌లో ఎమ్మెల్యే సబితా

**మొదటిపేజీ తరువాయి...** అనంతరం 15వ డివిజన్ మిథిలా నగర్ లక్ష్మీనరసింహ కాలనీ సంత్ సేవాలాల్ మహారాజ్ బంజారా భవన్ మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ యం.దుర్గా దీప్ లాల్ చౌహాన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భోగ్ బండార్ కార్యక్రమంలో హాజరయ్యారు.ఈ సందర్భంగా సబితా రెడ్డి మాట్లాడుతూ... సేవాలాల్ మహారాజ్ బంజారాల ఆరాధ్యదైవం అని అన్నారు. బంజారాల అభ్యున్నతికి సేవాలాల్ ఎనలేని కృషి చేశార అని అన్నారు. సేవాలాల్ మార్గం అందరూ అనుసరనీయని అన్నారు. పార్టీలకతీతంగా బంజారా బిడ్డలందరూ కలిసి చేసుకోవడం గొప్ప ఆనందంగా ఉందని అందరికీ సేవాలాల్ కృపాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. జగదాంబ మాత ఆలయం అదేవిధంగా శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ భవనాన్ని నిర్మించుటకు సహా సహకారాలు ఉంటదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ యం.దుర్గా దీప్ లాల్ చౌహాన్, మాజీ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు ఇంద్రావత్ రవి నాయక్, నీలా రవి నాయక్,అనిల్ కుమార్ యాదవ్, లావణ్య బీరప్ప నవీన్ కుమార్ గౌడ్, ధనలక్ష్మి రాజ్ కుమార్,కో-ఆప్షన్ సభ్యులు రవి నాయక్,మాజీ యం.పి.టి.సి శ్రీను నాయక్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, భూపేష్ గౌడ్, శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఉత్సాహ కమిటీ సభ్యులు, నిర్వాహకులు దీప్ లాల్ చౌహాన్, పూర్యా నాయక్, బన్సీలాల్ నాయక్, శంకర్ నాయక్, బిచ్చ నాయక్, కిషన్ నాయక్, లక్ష్మణ్ నాయక్, కోటియా నాయక్, రామచంద్రనాయక్, రాజు నాయక్, హాథిరామ్ నాయక్, లక్ష్మణ్ నాయక్, మహిళలు అభిమానులు యువకులు పాల్గొన్నారు.

# బీజేఎంసీలో నీటి సమస్యలు తలెత్తకుండా యాక్షన్ ప్లాన్

**మొదటిపేజీ తరువాయి...** ఈ సందర్భంగా కమిషనర్ శరత్‌చంద్ర మాట్లాడుతూ.. కార్పోరేషన్ పరిధిలో ఉన్న నీటి వనరులపై దృష్టి సారిస్తున్నామన్నారు. అసలే వేసవికాలం కావడంతో ప్రజలు నీటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ మేరకు యాక్షన్ ప్లాన్ ను వివరించి వార్డు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో మేనేజర్ ఈ.మంజులత, మేనేజర్ శివకుమార్, డిప్యూటీ ఈఈ యాదయ్య, ఏఈఈ వీ.రాజ్‌కుమార్, ఎం.మహేందర్‌నాయక్, జలమండలి డీజీఎం పి.మహేశ్వర్, టి.శ్రీనివాస్, మేనేజర్, పలు సెక్షన్ల అధికారులు, వార్డు అధికారులు, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# నేదునూరులో సీసీ రోడ్డు ప్రారంభం



కందుకూరు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 15): మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సహకారంతో సీసీ రోడ్డుకు ఎస్‌డీఎఫ్ నిధులు మంజూరు అయ్యాయి.శనివారం మండలంలోని నేదునూరు 6 వ వార్డులు సీసీను కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. కార్యక్రమంలో గంగుల ప్రభాకర్‌రెడ్డి, ఇంద్రకంటి రాకేష్ గౌడ్, ఎండి అప్జల్ బేగ్, గడిగె రాములు గౌడ్,నాగరాజు, వెంకటేష్, వరుణ్, గ్రామ శాఖ అధ్యక్షులు సురేష్, దేవరకొండ రాములు, పడమిటి సురేందర్‌రెడ్డి, సబావత్ కృష్ణ నాయక్, దర్శన్, ఎగిరిశెట్టి నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సేవాలాల్ మహరాజ్ జయంతి



కందుకూరు, మేజర్‌న్యూస్ (పిబ్రవరి 15): సంత్ సేవాలాల్ మహారాజ్ 286 జయంతిని ఘనంగా నిర్వహించారు. శనివారం జయంతిని పురస్కరించుకుని మండలంలోని సార్లరావులపల్లిలో పోతుబండతండా,పోచమ్మగడ్డతండా, గొట్టెలగడ్డతండ గూర్లబండ తండాలలో సేవాలాల్ మహరాజ్, జగదాంబ మాత చిత్రపటాలకు గిరిజన సోదరులు పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గోపాల్ నాయక్, కొర్రరాజు నాయక్, హరిలాల్, కె.మోహన్‌లాల్,రాజేష్, రాజు, శ్రీకాంత్, పాండు, వెంకటేష్, రవి, శ్రవణ్, వెంకటేష్, కల్యాణ్, వినోద్, జయందర్, రామ్‌దాస్, ఆలియా, శ్రీను, రాము, శ్రీరామ్, రమేష్, బన్సిలాల్, తదితరులు పాల్గొన్నారు.

## అడవుల రక్షణకు ప్రభుత్వం పని చేస్తుంటే...


# అక్రమార్కులకు ఫారెస్ట్ అధికారులు వత్తాసు

- జోరుగా సాగుతున్న అక్రమ కలప వ్యాపారం
- కాసులు కురిపిస్తున్న కలప దందా
- మైసిరెడ్డిపల్లిలో కట్ట మైసమ్మ అమ్మవారి చెట్లను నరికిన వైనం
- ఇంత జరిగినా అటవీశాఖ అధికారులకు పట్టింపు లేదా
- స్పందించని ఫారెస్ట్ రేంజ్ అధికారి లక్ష్మణ్ నాయక్


కట్ట మైసమ్మ అమ్మవారి దేవాలయం సమీపంలో ...


మోద్దులు మోద్దులుగా నరికిన దృశ్యం

**మేడ్చల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 15) :** అడవుల రక్షణకు ప్రభుత్వాలు పని చేస్తుంటే.. అక్రమార్కులు మాత్రం ధనార్జనే ధ్యేయంగా కలప తరలిస్తున్నా రు. అటవీ శాఖ అధికారుల కంట పడకుండా ఈ చీకటి వ్యాపారం జోరుగా సాగుతోంది. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా హరితహారం కార్యక్రమాన్ని చేపడుతుంటే మరోవైపు అక్రమార్కులు యథేచ్ఛగా చెట్లను నరుకుతూ కలపను అక్రమంగా రవాణా చేస్తున్నారు. మొక్కలు పెంచి పర్యావరణాన్ని పరిరక్షించాలనే నినాదం అధికారుల అలసత్వంతో కాగితాలకే పరిమితమైంది. అటవీని రక్షించడంతో పాటు వాతావరణ సమతుల్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం వాల్టా చట్టం రూపొందించింది. చెట్లను నరికి వేయాలంటే అటవీశాఖ, రెవెన్యూ శాఖ సంబంధిత గ్రామ పంచాయతీ నుంచి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలి. అధికారుల అలసత్వం, దళారులకు వరంగా మారింది. మేడ్చల్ మండలంలోని పలు గ్రామాలలో కలప అక్రమ రవాణా యథేచ్ఛగా కొనసాగుతోంది. అక్రమార్కులు వాల్టా చట్టానికి తూట్లు పొడిచి రోడ్ల వెంబడి, గుట్టలలో ఏపుగా పెరిగిన చెట్లను నరికి వేయించి సొమ్ము చేసుకుంటున్నారు. రాత్రి, పగలు తేడా లేకుండా చెట్లను నరికి ఏ మాత్రం భయం లేకుండా ట్రాక్టర్లలో తరలిస్తున్న సంబంధిత అటవీశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వాల్టా చట్టానికి తూట్లు పొడిచి కలపను తరలిస్తున్నారంటే అటవీశాఖ అధికారులు ఏ మేరకు వ్యాపారులతో లాలూచి పడ్డారో అర్థం చేసుకోవచ్చన్నారు.



మైసిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం

**కాసులు కురిపిస్తున్న కలప దందా :**
వేప, చింత, తుమ్మ చెట్లను సైతం అక్రమార్కులు వదలడం లేదు. పంట చేలు, గుట్టల ప్రాంతాలోని చెట్లు, రోడ్డుకు ఇరువైపులా పెరిగిన వృక్షాలు నేలకూలుస్తున్నారు. కలప వ్యాపారులు తక్కువ ధరకు చెట్లను కొనుగోలు చేస్తున్నారు. వాటిని నరికి వాహనాల్లో ఇతర ప్రాంతాలకు తరలిస్తూ క్వింటాళ్ల చొప్పున అమ్ముకుంటున్నారు. చెట్ల నరికివేత పై అటవీశాఖ అధికారుల నియంత్రణ లేకపోవడంతో విచ్చలవిడిగా అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. కలపను అధిక ధరలకు విక్రయిస్తూ అందినకాడికి దండుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కలప అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు. అధికారుల అలసత్వం, దళారులకు వరంగా మారింది. మేడ్చల్ మండలంలోని ఓ గ్రామానికి చెందిన కొంతమంది అక్రమ కలప వ్యాపారులు మండలంలోని సుమారు అన్ని గ్రామాలలో కలపను అక్రమ రవాణా యథేచ్ఛగా చేస్తూ టన్నుల కొద్దీ కలప టింబర్ డిపోలకు, ఇటుక బట్టీలకు తరలిస్తున్నారు. అక్రమార్కులు వాల్టా చట్టానికి తూట్లు పొడిచి రోడ్ల వెంబడి, పంట పొలాల పైన, చెరువు కట్టలపైన పెరిగిన చెట్లను నరికి వేయించి సొమ్ము చేసుకుంటున్నారు.

**మైసిరెడ్డిపల్లిలో కట్ట మైసమ్మ అమ్మవారి చెట్లను నరికిన వైనం :**
కలప అక్రమ రవాణాపై అటవీశాఖ అధికారుల కనుసన్నల్లోనే జరుగుతోందనే ఆరోపణలు జోరుగా వెల్లువెత్తుతున్నాయి. అటవీ శాఖ అధికారులు, కలప వ్యాపారులు చేతులు కలపడంతో వారి సంపాదన మూడు పువ్వులు.. ఆరు కాయలుగా వర్ధిల్లుతోందనే ప్రచారం జరుగుతోంది. ఇందుకు ఉదాహరణ మేడ్చల్ మండలంలోని మైసిరెడ్డిపల్లి గ్రామంలో పెద్ద చెరువు నిండితే కట్ట మైసమ్మ అమ్మవారికి ప్రత్యేక బోనాలు చేసి గ్రామంలో పండుగ జరుపుకుంటారు. ఈ క్రమంలోనే అమ్మవారితో పాటు అమ్మవారికి ప్రతిరూపం గా మొక్కే వేప చెట్లను, అమ్మవారికి అతి దగ్గరలో ఉన్న ఆంజనేయ స్వామి విగ్రహానికి సమీపంలో ఉన్న చెట్లను రాజబొల్లారం తండాకు చెందిన రాజు నాయక్ అనే వ్యక్తి చెట్లను అక్రమంగా నరికి వేసినట్లు మైసిరెడ్డిపల్లి గ్రామస్తులు తెలిపారు. అక్రమంగా నరికి వేసిన సదరు చెట్లను తీసుకెళ్లడానికి (టీఎస్08 యుహెచ్ 0659, టీఎస్ 08 యుఎల్ 4687) నంబర్లు గల ట్రాక్టర్లతో వచ్చాడని గ్రామ ప్రజలు శనివారం సంఘటన స్థలానికి చేరుకొని పెద్ద ఎత్తున ఆందోళన చేయడంతో పాటు అమ్మవారి దేవాలయం వద్ద చెట్లను నరికిన వ్యక్తులపై చర్యలు తీసుకోకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని తెలిపారు.

**ఇంత జరిగినా అటవీశాఖ అధికారులకు పట్టింపు లేదా :**
ఉన్నతాధికారులకు అనుమానం రాకుండా.. అప్పుడప్పుడూ తూతూమంత్రంగా దాడులు చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. పెద్ద ఎత్తున కలపను మండలంలోని ఇటుక బట్టీలకు, టింబర్ డిపోలకు తరలిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇటుక బట్టీల ముసుగులో కలప రవాణా జోరుగా సాగుతుంది. ఇంతా జరుగుతున్నా అక్రమ కలప రవాణాను అరికట్టేందుకు అటవీశాఖ అధికారులు తీసుకునే చర్యలు మాత్రం శూన్యంగా కనిపిస్తున్నాయి. ఈ విషయంలో అధికారులు మేలుకోకుంటే భవిష్యత్తులో ఎన్ని మొక్కలు నాటినా నిష్ప్రయోజనమేనని పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అటవీశాఖ అధికారుల నిర్లక్ష్యానికి ఉన్నతాధికారులు స్పందించి అక్రమ నరికివేత, రవాణాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

**స్పందించని ఫారెస్ట్ రేంజ్ అధికారి లక్ష్మణ్ నాయక్ :**
మేడ్చల్ మండలంలోని మైసిరెడ్డిపల్లి గ్రామంలో కట్ట మైసమ్మ అమ్మవారి ఆలయ సమీపంలో ఉన్న చెట్లను, అమ్మవారికి సమీపంలో ఉన్న ఆంజనేయస్వామి విగ్రహానికి సమీపంలో ఉన్న చెట్లను నరికి వేసిన విషయంలో చెట్లు అమ్మిన వ్యక్తి ఎవరు...? ఆ చెట్లను నరికిన వ్యక్తి ఎవరు...? వారిపై ఏమైనా చర్యలు తీసుకున్నారు అనే విషయంపై వివరణ కోసం పలుమార్లు మేడ్చల్ ఫారెస్ట్ రేంజ్ అధికారి లక్ష్మణ్ నాయక్ ను పలుమార్లు శనివారం సాయంత్రం ఫోన్లో సంప్రదించగా ఫోన్లో స్పందించలేదు. దీన్ని బట్టి అర్థమవుతుంది సదరు అధికారికి ఉద్యోగం పట్ల బాధ్యత ఉందా లేదా అనేది.

---

## అధికారుల అండతో

# జోరుగా ఇసుక దందా...!

*మొదటిపేజీ తరువాయి...* అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో తెల్లవారుజాము నుంచి అర్ధరాత్రి వరకు అక్రమ ఇసుక వ్యాపారులు అక్రమంగా ఇసుకను తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. కొడంగల్‌లో ఆర్అండ్‌బీ భవన నిర్మాణం కోసం అధికారికంగా 15 ట్రాక్టర్‌లకు అనుమతులు ఇస్తూ రోజు రెండు ట్రిప్పులు మహంతీపూర్ పరిధిలో నుంచి ఇసుక రవాణా చేయాల్సి ఉండగా ఈ అనుమతుల పేరుతో నెంబర్‌లు లేని మరో 15 నుంచి 20 ట్రాక్టర్‌ల ద్వారా ఇసుక రవాణా కొనసాగుతోంది. యథేచ్ఛగా ఇసుకను తరలిస్తున్నా అధికారులు మాత్రం స్పందించకపోవడం గమన్హారం. ప్రభుత్వం అక్రమ ఇసుకను అరికట్టాలని అధికారులను ఆదేశించినా..బొంరాస్‌పేట్ మండలంలో అక్రమ ఇసుక దందాను అధికారులు అరికట్టడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారనే ఆరోపణలు వెలువుడుతున్నాయి.

**ట్రాక్టర్‌లు, టిప్పర్‌ల ద్వారా ఇసుక రవాణా**

ఇసుక తరలింపుకు అనుమతి పొందిన 15 ట్రాక్టర్‌లు అయితే 40-50 ట్రాక్టర్‌లలో జేసీబీల సహాయంతో లోడ్ చేసి లారీలు వచ్చిపోయేందుకు అనువైన ప్రాంతాలకు తరలించి డంపు చేస్తున్నారు. రాత్రి వేళల్లో ఆ ఇసుక డంపులను టిప్పర్‌ల సహాయంతో హైదరాబాద్, వికారాబాద్, షాద్‌నగర్ తదితర ప్రాంతాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. పేద ప్రజలు నిర్మించుకుం టున్న ఇళ్లకు రూ.40వేలకు టిప్పర్ చొప్పున ఇసుకను విక్రయిస్తూ వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. అక్రమ ఇసుక వ్యాపారంపై పలువురు అధికారుల దష్టికి తీసుకెళితే వారు తనికీలకు వెళ్లే సమాచారాన్ని ముందుగానే ట్రాక్టర్ యజమానులు, ఇసుక వ్యాపారులకు సమాచారం అందిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల బొంరాస్‌పేట్ ఆర్ఐ తనిఖీల కోసం ఇసుక వ్యాపారుల వాహనాల్లోనే వెళ్లడంతో ప్రజలు



అవక్కయ్యారు. అక్రమ ఇసుక దందాను అరికట్టాల్సిన అధికారులే ఇసుక ట్రాక్టర్‌ల వ్యాపారుల వాహనాల్లో వెళ్లడం ఏంటనీ మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అక్రమ ఇసుక దందా జోరుగా కొనసాగుతున్నా... రెవెన్యూ, పోలీసులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వెలువడుతున్నాయి. గత రెండు రోజుల క్రితం బొంరాస్‌పేట్ మండలంలోని రేగడిమైలారంలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్లు పలువురు పోలీసులకు సమాచారం అందిస్తే పట్టుకొని వదిలేసినట్లు సమాచారం. ఈ అక్రమ ఇసుక దందాపై బొంరాస్‌పేట్ తహసీల్దార్ పద్మావతిని వివరణ కోరగా అనుమతుల మేరకే ఇసుక తరలింపుకు అవకాశం కల్పించాం. అక్రమంగా ఇసుకను తరలిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. సిబ్బంది కొరత కారణంగా అక్రమ ఇసుక వ్యాపారంపై పూర్తి స్థాయిలో పర్యవేక్షించలేకపోతున్నామని తెలిపారు.



---

## విద్యార్థుల విజయానికి

# కృషి,పట్టుదల క్రమశిక్షణ కీలకం

**మొదటిపేజీ తరువాయి...**
వంటి ప్రశ్నలను అడిగి, విద్యార్థుల అభిప్రాయాలను స్వీకరించారు. విద్యలో మెరుగైన ప్రగతి సాధించాలంటే కష్టపడాల్సిన అవసరం ఎంతైనా ఉందని, మంచి మార్కులు సాధించేందుకు నిరంతరం శ్రమించాలని వారికి సూచించారు.


స్కూల్ పరిసరాలను కలియ తిరిగి పరిశీలిస్తున్న కలెక్టర్

**విద్యాసంస్థ పర్యవేక్షణ :**క్యాంపస్‌లోని వివిధ విభాగాలను పరిశీలించిన కలెక్టర్ గౌతం, విద్యార్థులకు అందిస్తున్న వసతులను సమీక్షించారు.

**భోజనశాల:** విద్యార్థులకు మెను ప్రకారం తగిన పోషకాహారం అందుతోందా అనే విషయాన్ని పరిశీలించారు. వంటశాలలో వండిన ఆహారాన్ని పరిశీలించి, నాణ్యతపై స్పష్టమైన సూచనలు ఇచ్చారు.

**స్టోర్ రూం:** వంట సామాగ్రిని తడి లేకుండా నిల్వ ఉంచాలని, శుభ్రత ప్రమాణాలను పాటించాలని స్టోర్ ఇంఛార్జికి ఆదేశించారు.

**బోధన, వసతులు:** విద్యార్థులకు తగిన టేబుల్లు, కుర్చీలు ఏర్పాటు చేయాలని ప్రిన్సిపల్‌ను ఆదేశించారు. అవసరమైన మరమ్మతులకు అయ్యే ఖర్చును యాజమాన్యానికి ఇచ్చే అద్దెలో కొంచెం కొంచెంగా మినహాయించి మరమ్మత్తులు చేపట్టాలని నిర్వాహకులకు సూచించారు.జేఈఈ లో 89 శాతం సాధించిన తరుణ్‌కు అభినందనలుఫస్ట్ ఫేజ్ జేఈఈ పరీక్షలో 89 శాతం మార్కులు సాధించిన కె. తరుణ్ ని కలెక్టర్ గౌతం అభినందించారు. విద్యార్థి ప్రతిభను ప్రశంసిస్తూ, అతనికి అవసరమైన స్టడీ మెటీరియల్, ప్రోత్సాహక కార్యక్రమాలు అందించాలని ప్రిన్సిపల్‌ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కీసర ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి, కీసర తహసీల్దార్ అశోక్ కుమార్, ఇన్‌చార్జి ప్రిన్సిపల్ కేశవ్,నాగారం మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు కృషి, పట్టుదల, క్రమశిక్షణతో ముందుకు సాగితే వారి భవిష్యత్తు మరింత వెలుగవంతంగా మారుతుందని కలెక్టర్ గౌతం సూచించారు.


వంటను పరిశీలిస్తున్న కలెక్టర్


జేఈఈలో 89 శాతం సాధించిన తరుణ్‌ని అభినందిస్తున్న కలెక్టర్ గౌతం

# సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలలో పాల్గొన్న సబితా ఇంద్రారెడ్డి



మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి15): మండలంలోని ఉప్పు గడ్డ తండా శనివారం శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవ కార్యక్రమంలో మాజీ మంత్రి, మహేశ్వరం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజాలు చేశారు.ఈ సందర్భంగా సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ..★సబితా ఇంద్రారెడ్డిగారు మాట్లాడుతూ :- సంత్ సేవలాల్ జయంతి అధికారికంగా నిర్వహించేలా కార్యక్రమాలు మొదలుపెట్టిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కి ధన్యవాదాలు తెలిపారు.గిరిజన సోదరులు రాజకీయాల్లో ఎదగాలని 3 వేలకు పైగా తాండలను గ్రామ పంచాయితీలుగా చేసి గిరిజన అభ్యున్నతికి పాటుపడ్డ గొప్ప వ్యక్తి కేసీఆర్‌ని గుర్తు చేశారు.10% రిజర్వేషన్లు ఇచ్చి విద్యా ఉద్యోగలలో అవకాశాలు కల్పించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు.

నగరం నడిబొడ్డున బంజారాహిల్స్ లో బంజారా ఆత్మగౌరవ భవనం నిర్మించి బంజారాలు ఏ కార్యక్రమమైన నిర్వహించుకునేల విధంగా సౌకర్య వంతంగా నిర్మించి ఇచ్చిన కేసీఆర్‌ని ఎన్నడూ మా బంజారా బిడ్డలు మారువొద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో కౌశిక్‌రెడ్డి, దేవులానాక్,వెంకటేశ్వర్‌రెడ్డి, సీతారాం, పాండు నాయక్ ,రాజునాయక్, మాజీ కౌన్సిలర్ రవినాయక్, వీరానాయక్, ఎన్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ నేటి యువతకు ఆదర్శప్రాయుడు : ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 15): బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్‌ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు ప్రకాష్‌గౌడ్ అన్నారు. శనివారం సంత్‌సేవాలాల్ మాహారాజ్ జయంతిని పురస్కరించుకొని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 18 వ వార్డులో వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ.. సంత్ సేవాలాల్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడువాలన్నారు. ఆయన స్ఫూర్తితో బంజారాలు ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ మహేందర్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి, నాయకులు సురేష్ గౌడ్, సాగర్ గౌడ్, ప్రశాంత్ నాయక్, సేవాలాల్ అధ్యక్షులు హీరాలాల్ నాయక్, గోపాల్ స్వామి, గోవింద్ నాయక్, బాలాజీ నాయక్, రాములు నాయక్, గోపాల్ నాయక్, శంకర్ నాయక్, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన, బంజారాల ఆరాధ్యులు సంత్ సేవాలాల్ మహారాజ్

▶▶ కొత్తూరు తాండ నుండి కొత్తూరు మాందోనిబాయ్ మైసమ్మ వరకు సేవాలాల్ జయంతోత్సవ ర్యాలీ

▶▶ ర్యాలీలోపాల్గొని సేవాలాల్ జయంతి విశిష్టతను వివరించిన ఎమ్మెల్సీ నగారకుంట నవీన్‌కుమార్‌రెడ్డి

కొత్తూర్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 15): గిరిజనుల అభ్యున్నతి, హక్కుల సాధనకు తన జీవితాన్నే త్యాగం చేసిన మహణీయులు సంత్‌సేవాలాల్ మహారాజ్ అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నగారకుంట నవీన్‌కుమార్‌రెడ్డి అన్నారు. సేవాలాల్ జయంతోత్సవాన్ని బిఆర్ఎస్ ప్రభుత్వ హాయం నుండే అధికారికంగా నిర్వహించడం జరుగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. కొత్తూర్ మున్సిపాలిటిలో శనివారం కౌన్సిలర్ సోమ్లానాయక్ ఆధ్వర్యంలో సంత్‌సేవాలాల్ మహారాజ్ జయంతి వేడకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి, సీనియర్ నేత కడెంపల్లిల శ్రీనివాస్‌గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గొంగల్ల హరినాథ్‌రెడ్డి, పలువురు కౌన్సిలర్లు, నాయకులు హాజరయ్యారు. ఈసందర్భంగా కౌన్సిలర్ సోమ్లా నాయక్, గిరిజన సంఘాల నాయకులు, స్థానికులతో కలిసి సేవాలాల్ చిత్రపటానికి వారు పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక మాందోని బాయ్ మైసమ్మ వరకు నిర్వహించిన ర్యాలీలో ఎమ్మెల్సీ, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ కుల, మతాలను ప్రోత్సహించడం వల్లే అనేక ఇబ్బందులు వస్తాయని గ్రహించి సమాజంలో మనుషులంతా ఒక్కటే అన్న భావజాలాన్ని వెలుగెత్తి చెప్పిన గొప్ప యోగి పేవాలాల్



మహాజారాజ్ అని కొనియాడారు. సంత్ సేవాలాల్ మహారాజ్ కేవలం గిరిజనుల ఆరాధ్య దైవం మాత్రమే కాదని, అందరికీ ఆరాధ్యుడేనని అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కోస్గి శ్రీనివాస్, అనిత శ్రీనివాస్‌గౌడ్, హేమ దేవేందర్ ముదిరాజ్, మాధవి గోపాల్ గౌడ్, మాజీ ఎంపిటిసి రాజేందర్ గౌడ్, మాదారం అనురాధ కృష్ణ గౌడ్, నాయకులు శివచారి, మాజీ వార్డుసభ్యులు గోవింద్ నాయక్, సురేందర్,అంజి నాయక్, వీరమోని శ్రీను ముదిరాజ్, లక్ష్మయ్య, తుప్పర రవి, రాఘవేందర్, సాగర్, అనిల్ తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా క్రికెట్ స్టేడియంలో కెసిఆర్ ట్రోఫి..



మణికొండ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 15)ః తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ పుట్టినరోజు ఈ నెల 17వ తారీఖును దృష్టిలో పెట్టుకొని మణికొండ మున్సిపల్ సినియర్ నాయకులు బోమ్ము ఉపేంద్రనాద్ అద్వర్యంలో నియోజకవర్గంలోని పెద్ద మంగళరంలోని హాట్ స్పాట్ క్రికెట్ స్టేడియంలో కెసిఆర్ ట్రోఫిని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిధిగా రాజేంద్రనగర్ బిఆర్ ఎస్ యువ నాయకులు కార్తీక్‌రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్గనైజింగ్ కమిటి సభ్యులు నీలకంఠం రామక్రిష్ణారెడ్డి, చావా సందీప్, తెల్ల జశ్వంత్, ఒంటెద్దు రాజశేఖర్‌రెడ్డి, షేక్ ఆరిఫ్ మహమ్మద్, బండారు ఉదయ్ కిరణ్ సహాకారం అందించారు. మొత్తం 14జట్లు ఆడి అలరించారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ అధ్యక్షులు సీతారాం దూళిపాళ, విష్ణువర్ధన్‌రెడ్డి, గుట్టమీది నరేందర్, అందె లక్ష్మణ్‌రావు, రామసుబ్బారెడ్డి, బుద్దొలు బాబు, షేక్ ఆరిఫ్, దిలీప్, సుమనళిని, బొడ్డు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో నీటి సమస్యకు చెక్ : మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్




జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 15):రాబోయే వేసవిలో ప్రజలకు నీటి సమస్య రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ బి వెంకట్రామ్ అన్నారు. జల్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో శనివారం జలమండలి డిప్యూటీ జీఎం శ్రీనివాస్, వాటర్ లైన్ మెన్ లతో కలిసి ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ. రాబోయే వేసవి కాలంలో జల్ పల్లి మున్సిపాలిటీ ప్రజలకు తాగునీటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకుంటున్నామని, వేసవికాలంలో మంచినీటి సమస్య అరికట్టేందుకు, వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి చర్చించామన్నారు. ఎండాకాలంలో మున్సిపాలిటీ పరిధిలో 123 బోర్లు పూర్తిగా ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రస్తుతం మున్సిపాలిటీ పరిధిలో రోజుకు 9.5 మిలియన్ లీటర్ల నీటి సరఫరా అవసరం ఉందని, ప్రతి ఇంటికి రెండు, మూడు రోజులకు ఒకసారి కృష్ణ మంచినీటిని సరఫరా చేస్తున్నామన్నారు. మున్సిపాలిటీ పరిధిలో 38 మంది వాటర్ లైన్ మెన్లు ప్రతి వార్డులో అందుబాటులో ఉండగా, ప్రజలకు అందించే నీటి సమస్యను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉండి, నీటి సరఫరాలో ఇబ్బంది కలిగితే, ముందు జాగ్రత్తగా వాటర్ ట్యాంకర్లతో నీటిని సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి సూపర్వైజర్ రషీద్, లైన్ ఇన్స్పెక్టర్ ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల ఆరాధ్యదైవం శ్రీసంత్‌సేవాలాల్ మహారాజ్

★మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ దేవిలాల్ నాయక్



కందుకూరు, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 15): గిరిజనుల ఆరాధ్యదైవం శ్రీ సంత్‌సేవాల్ మహారాజ్ అని మహేశ్వరం మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాత్రాతో దేవిలాల్ నాయక్ అన్నారు. సేవాలాల్ మహరాజ్ 286 జయంతని పురస్కరించుకుని శనివారం మండలంలోని గుమ్మడవెల్లి తాండా సేవాలాల్ మహరాజ్ నూతనంగా నిర్మిస్తున్న దేవాలయలంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా దేవిలాల్ మాట్లాడుతూ...గ్రామంలో సేవాలాల్ మహరాజ్, మాత జగదాంబ, దుర్గమాత అమ్మవారి గుడులు నిర్మాణం శరవేగంగా జరుగుతుందని, సేవాలాల్ జయంతిని గుడి ముందు చేసుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. సంవత్సరం లోపల గుడినిర్మాణాలు పూర్తి చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వం సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహించాలని కోరారు. దేవాలయ నిర్మాణానికి దాతలు ముందుకు రావడం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో శివస్వాములు దర్శన్ గౌడ్,శ్రీశైలం గౌడ్, మాజీ వార్డు సభ్యులు ఏకుల మల్లేష్, గౌని మల్లేష్, సబావత్ శారద, గ్రామ పెద్దలు భీమ్లా నాయక్, లాలు నాయక్, కత్రోత్ లాలు, ఎస్.గోట్య,జాటోత్ రాజునాయక్,నగేష్ నాయక్, రవి నాయక్, గోపి నాయక్,హరిలాల్ నాయక్ సురేష్, శ్రీకాంత్, శకర్ నాయక్‌లు, తేజా, కిరణ్, గోవర్ధన్, రాజు నాయక్ ప్రజలు పాల్గొన్నారు.

# గిరిజనులు చదువుకోవాలి అన్ని రంగాల్లో రాణించాలి..



జిల్లేడు చౌదరి గూడ,ఫిబ్రవరి15(మేజర్ న్యూస్): జిల్లేడు చౌదరిగూడెం ఉప తహసిల్దార్ భాస్కర్ సంతు సేవాలాల్ 286 వ జయంతి సందర్భంగా చౌదరిగుడలో ర్యాలీ, అలరించిన గిరిజన సాంప్రదాయ నృత్యాలుఆర్య సమాజ్ లో ప్రముఖుల పూజలులి జిల్లేడు చౌదరిగూడెం:లి సంత్ సేవాలాల్ మహారాజును ఆదర్శంగా తీసుకొని గిరిజనులు అందరూ తమ బిడ్డలను ఉన్నతమైన చదువులు చదివించాలని.., తద్వారా వారు ఉన్నతమైన రంగాల్లో రాణించేందుకు అవకాశం ఉంటుందని జిల్లేడు చౌదరిగూడెం ఉపతహసిల్దార్ భాస్కర్ సూచించారు. శనివారం మండల కేంద్రంలో శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలను నిర్వహించారు. చౌదరి గూడెంలో గిరిజన సాంప్రదాయ నృత్యాలతో ర్యాలీ చేపట్టి ఆకట్టుకున్నారు. అనంతరం ఆర్య సమాజ్ లో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డిటి భాస్కర్ మాట్లాడుతూ ఏ రంగంలోనైనా ఉత్తమ ప్రతిభ కనబరిచే విధంగా కృషి చేయాలని మనకన్నా వెనుకబడిన వారు మాత్రమే రిజర్వేషన్లు వినియోగించుకునే విధంగా ముందుకు సాగాలన్నారు. గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ సూచించిన మార్గంలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని ఆ దిశగా అందరూ కృషి చేయాలన్నారు. గిరిజన సంఘం నాయకులు పలువురు మాట్లాడుతూ తమ గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ సూచించిన మార్గంలో నడుచుకోవాలని అందుకోసం ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. చౌదర్ గూడెం గ్రామంలో చేపట్టిన సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో ఎస్సి విజయ్, గిరిజన సంఘం నాయకులు గోబ్రా నాయక్, మోహన్ నాయక్, రెడ్యా నాయక్, రాజు నాయక్, రవి నాయక్, రామ్ చరణ్ నాయక్, వినోద్ నాయక్, రమేష్ నాయక్, విఠల్ నాయక్, మాన్య నాయక్ , చందర్ నాయక్, లాలూ నాయక్, పాండు నాయక్, చందు నాయక్, రాగ్య నాయక్, గిరిజన మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# లక్షా 52వేల 929 క్వింటాళ్ల పత్తి కొనుగోలు...

- వారం రోజుల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ
- సీసీఐ కేంద్రాల ద్వారనే దళారులకు చెక్
- 6,823 మంది ద్వార పత్తి కొనుగోలు
- కోటపల్లి మార్కెట్ చైర్మన్ ఆంజయ్య, వైస్ చైర్మన్ నారాయణరెడ్డి



మాట్లాడుతున్న చైర్మన్, వైస్ చైర్మన్ ఆంజయ్య, నారాయణరెడ్డి (ఫైల్ పోటో).

పెద్దేముల్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 15)ః
సీసీఐ కొనుగోలు కేంద్రాల ద్వార పెద్దేముల్ మండలంలోని సుమిత్ర కాటన్ మిల్, బాలాజీ కాటన్ మిల్ ద్వార 6,823 మంది రైతుల నుండి లక్షా 52 వేల 929 క్వింటాళ్ల ప్రతి కొనుగోలు చేయడం జరిగిందని కోటపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ గడ్డకింది ఆంజయ్య, వైస్ చైర్మన్ నారాయణరెడ్డిలు శనివారం తెలియచేశారు.పెద్దేముల్, ధారూర్, తాండూరు, యాలాల, బషీరాబాద్, మర్పల్లి, కోటపల్లి, బంట్వారంతో పాటు పలు మండలాల రైతులు పండించిన పత్తి పంటను ఇక్కడ విక్రయాలు చేయడం జరిగిందన్నారు.సీసీఐ ప్రారంభం నుండి సీసీఐ ముసిగే వరకు మండలంలోని సుమిత్ర కాటన్, బాలాజీ కాటన్ మిల్లుల ద్వార 6,823 మంది రైతుల నుండి లక్షా 52 వేల 929 క్వింటాళ్ల ప్రతి కొనుగోలు చేయడం జరిగిందన్నారు. గతంలో ఇక్కడి రైతులు పత్తి పంటను 100 కు 90 శాతం రైతులు దళారులను ఆశ్రయించేదని,వారు ధరల్లో వ్యత్యాసం, తుకాల పేరుతో రైతులను మోసం చేసేదని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మండల కేంద్రంలో సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంతో దళారుల వ్యవస్థ పూర్తిగ రుపు మాపడమే కాకుండా, రైతులు పండించిన పంటను నేరుగ విక్రయాలు చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు.అప్పట్లో పెద్దేముల్ మండలంలో సుమారు ఐదు వేల నుండి ఆరు వేల ఎకరాలల్లో పత్తి సాగుకు నోచుకోగ, సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిన తరువాత మండలంలో సుమారు 10వేల నుండి 12వేల ఎకరాలకు పత్తి సాగవుతుందన్నారు.సీసీఐ కొనుగోలు కేంద్రాల ద్వార ప్రభుత్వానికి లక్షల రుపాయలు చెస్ డబ్బులు జమకావడం జరుగుతుం దన్నారు.అంతేగాకుండా గతంలో మిల్లుల యజమానులు రైతులు విక్రయాలు తీసుకోచ్చిన ట్రాక్టర్, ఆటోళ్లకు తుకాలు చేస్తే రూ.50నుండి , రూ.100 డబ్బులు కట్ చేయడంతో పాటు నగదుకు వన్ పర్‌సెంట్ డబ్బులు కట్ చేసేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక్క రుపాయి డబ్బులు కట్ కాకుండా ప్రభుత్వం రైతుల ఖాతాల్లో డబ్బులు జమచేయడం జరుగుతుందన్నారు.

★వారం రోజులకే డబ్బులు జమ ...

రైతులు సీసీఐ ద్వార పత్తి పంటను విక్రయాలు చేస్తే ప్రభుత్వం వారం రోజులకే రైతుల ఖాతాల్లో డబ్బులు జమచేయడం జరిగిందని, చైర్మన్, వైస్ చైర్మన్ ఆంజయ్య, నారాయణరెడ్డిలు తెలియచేశారు.అంతేగాకుండా కేంద్రాల వద్దకు వచ్చిన రైతులకు తాగునీటితో పాటు అన్ని వసతులు కల్పించడం జరిగిందన్నారు. సీసీఐ కొనగోలు కేంద్రం ప్రారంభంలో కాస్త ఆలస్యం అయిన తరువాత రైతులకు ఇబ్బందులు లేకుండా చేయడం జరిగిందన్నారు.గత రెండేళ్ల నుండి లక్షా క్వింటాళ్ల పత్తి కొనుగోలు కాలేదని, ఈ ఏడాది లక్షా, 52 వేల 929 కింటాళ్ల పత్తి ఖరీదు చేయడం జరిగింందన్నారు. దీంతో కోటపల్లి వ్యవసాయ మార్కెట్ కూడ లాభాలు వస్తాయన్నారు.

# దిర్సంపల్లిలో సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 15)ః దోమ మండల పరిధిలోని దిర్సంపల్లి తండాలో శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవంలో పాల్గొన్న బహుజన్ ముక్తి పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పాత్లావత్ గట్ట్యా నాయక్. శనివారం దోమ మండలపరిధిలో ని దిర్సంపల్లి తండా లో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి నిర్వహించడం జరిగింది. బంజారా సమాజానికి సేవాలాల్ మహారాజ్ ఇచ్చిన సందేశం జాన్ జో ఛన్ జో పచ్ మంజో ముందు తెలుసుకొని పరిశీలించిన తర్వాత నమ్ము అని అన్నారు.సొతర్ దియో సొత్తా లాగడో తన దీపం తానే వెలుగించుకోవాలి వేరే ఎవరు వచ్చి వెలుగించారు సింధు, హరప్ప, మొహంజాదరో నిర్మాతలము మన చరిత్ర ను విదేశీ ఆర్యులు ధ్వంసం చేశారు మళ్ళీ మన చారిత్రను మనమే నిర్మించుకోవాలి ఎవరి దగ్గర గులామి చెయ్యకండి గోర్ బంజారాలు అందరు ఎకమై ముందుకు సాగాలి అప్పుడే ఢిల్లీ కోట పై జెండా ఎగారావేస్తాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఎంపీ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులునేనావత్ హరినాయక్, బీఎంపీ పార్టీ చేవెళ్ల



పార్లమెంట్ ఇంచార్జీ గోవింద్ నాయక్, బీఎంపీ పార్టీ దోమ మండల అధ్యక్షులు కేతావత్ రవీందర్ నాయక్, గ్రామ పెద్దలు, దేవుసింగ్ నాయక్, నర్సింగ్ నాయక్, హన్మ్యానాయక్, సోమ్లా నాయక్, శివ నాయక్ దేవా నాయక్, తులసిరాం నాయక్, జి వి యస్ మండల అధ్యక్షులు సునీల్ నాయక్, యూవజన సంగా నాయకులు బద్రి నాయక్, అర్జున్, యూవకులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి
- దీప్లా నాయక్ తండాలో సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి భూమి పూజ

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 15)ః అన్ని వర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం కుల్కచర్ల మండల పరిధిలోని దీప్లా నాయక్ తండాలో గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గిరిజనుల ఉద్ధరణ కోసం సేవాలాల్ చేసిన సేవలు మరవలేని అన్నారు. సేవాలాల్ చేసిన సేవలు భావితరాలకు ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్, బ్లాక్2 అధ్యక్షుడు భరత్ కుమార్, మండల ప్రధాన



సేవాలాల్ ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే

కార్యదర్శి గోపాల్ నాయక్, జిల్లా గిరిజన నాయకులు విఠల్ నాయక్, రవీందర్ నాయక్, విఠల్ నాయక్, నరసింహ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# హిందూ చైతన్య దీప్తి సేవాలాల్ మహారాజ్

- ఘనంగా సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి
- కోటపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు నర్సింగ్ నాయక్

కోటపల్లి మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 15)ః సద్గురు సేవాలాల్ మహారాజ్ 286వ జయంతిని పురస్కరించుకొని కోటపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం సమీపంలో మండల పార్టీ అధ్యక్షులు ఆర్ నర్సింగ్ నాయక్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో కోట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య, మాజీ మచ్చ శాఖ అధ్యక్షులు బందయ్య, నాయకులు రాము నాయక్, మహేష్ రెడ్డి, మాధవ్, శ్రీనివాస్ గౌడ్, హనుమంత్ నాయక్, వైద్యనాథ్, నర్సింహారెడ్డి, శ్రీనివాస్ నాయక్, భీమ్ సింగ్ నాయక్, రామ్ రెడ్డి, శివ నందం, పలువురు నాయకులు కార్యకర్తలు



సేవాలాల్ జయంతి వేడుకల్లో నాయకులు

తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటాం

- ఫీల్డ్ అసిస్టెంట్ కురుంపల్లి నర్సింలు గౌడ్



ఆర్థిక సహాయం అందిస్తున్న నరసింహులు గౌడ్

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 15)ః నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటామని ఫీల్డ్ అసిస్టెంట్ కురుంపల్లి నర్సింలు గౌడ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని ఇప్పాయిపల్లి గ్రామానికి చెందిన కానేమోని చెన్నయ్య అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. విషయం తెలుసుకున్న నర్సింలు గౌడ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియల నిమిత్తం రూ. 3వేల ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బాధిత కుటుంబానికి అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బాల్ రెడ్డి, స్థానికులు వడ్డే చిన్న వెంకటయ్య, గాదె మొగులయ్య, రేణి చిన్న రాములు, రేణి వెంకటయ్య, పినమోని నరేష్, రాజా టైలర్ నరసింహులు గౌడ్, తదితరులు పాల్గొనడం జరిగింది.

# బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి

- కేజీబీవీ ప్రత్యేక అధికారిని దేవీ కిషన్



సమావేశంలో మాట్లాడుతున్న దేవి కిషన్

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 15)ః బాలికలు అన్ని రంగాల్లో రాణించాలని కేజీబీవీ ప్రత్యేక అధికారిని దేవీ కిషన్ అన్నారు. కుల్కచర్ల మండల కేంద్రంలోని కేజీబీవీలో శనివారం వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవి కిషన్ మాట్లాడుతూ... విద్యార్థులు శ్రద్ధగా చదివి మంచి ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. రాబోయే పరీక్షలలో ఒత్తిడికి లోను కాకుండా ఉండాలన్నారు. అనంతరం విద్యార్థినిలు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.


# హిందూధర్మం గొప్పతనం తెలియజేసిన మహనీయుడు శ్రీ సంత్ సేవలాల్ మహరాజ్



కీసర, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 15)ః హిందు ధర్మం పరిరక్షణ, బంజారా ప్రజల మేలు కోసం ఉద్యమించిన మహనీయుడు శ్రీ సంత్ సేలాలాల్ మహరాజ్ అని కీసర రెవెన్యూ అధికార బృందం పేర్కొన్నారు. శనివారం శ్రీసంత్ సేవాలాల్ మహరాజ్ 286 జయంతిని పురస్కరించుకుని కీసర తహసీల్దార్ కార్యాలయంలో వైభవంగా జరిగాయి. సేవాలాల్ చిత్రపటానికి నివాళులు అర్పించిన కీసర రెవిన్యూ అధికారులు అయన చేసిన సేవలను కొనియాడారు. (15 ఫిబ్రవరి 1739లో జన్మించిన శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ హిందూధర్మం గొప్పతనం బంజారాలకు తెలియజేసిన మహానేయుడని ఆయన బంజారాల ఆరాధ్య దైవమని పేర్కొన్నారు. మహరాజ్ ప్రజల మేలు కోసం అనేక ఉద్యమాలు చేయగా వాటిలో ఫేరి ఫర్ ఒకటి పేరి అనగా ఆంగ్లేయులు,ఇస్లామ్ పై యుద్ధం చేయడం ధర్మ ప్రచారం, ఆర్థిక సంస్కరణలు, మత మార్పిడిలు అరికట్టడం, క్షేత్రధర్మాన్ని రక్షించడం వంటివి ముఖ్యమైనవి గుర్తుచేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ అశ్విన్ కుమార్, ఆర్ ఐలు రమేష్, విశ్వనాథ్, సీనియర్ అసిస్టెంట్ జగదీష్, ధరణి ఆపరేటర్ చిన్ని కృష్ణ నాయక్, విఆర్వో లు సుష్మ, విజయ్, ఆపరేటర్ సలీంలతో పాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

## చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి శ్రీరాములు అందెల



బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 15): అహింసా సిద్ధాంతానికి పునాదులు వేసింది సంత్ సేవాలాల్ మహారాజ్ మహనీయుని జయంతి వేడుకలు పాల్గొన్నందుకు ఆనందంగా ఉందని చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని లెనిన్ నగర్ డబల్ బెడ్ రూమ్ పక్కన శ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జగదాంబ మాత దేవాలయంలో నిర్వచించినటువంటి సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలకు ముఖ్య అతిథులుగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు బిజెపి పార్లమెంట్ విప్ కొండ విశ్వేశ్వర్ రెడ్డి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు తో కలిసి శ్రీ శ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ ను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులందరూ కలిసి వారిని ఘనంగా శాలువాతో సత్కరించారు. అనంతరం కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... సేవాలాల్ మహారాజ్ బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింస సిద్ధాంతానికి పునాదులు వేశారని అన్నారు. దీంతో సేవాలాల్ మహారాజ్ మహారాజ్ అన్ని కులాల వారికి కూడా ఆదర్శమూర్తిగా నిలిచారని పేర్కొన్నారు. శ్రీరాములు మాట్లాడుతూ... సేవాలాల్ మహారాజ్ గిరిజనులకు దశ దిశను చూపి, హైందవ ధర్మం గొప్పతనం విశిష్టతలను తెలియజేయడానికి జన్మించారని అన్నారు. ప్రతి ఒక్కరూ మన సంస్కృతి సంప్రదాయాలు కాపాడుకోవాలని సూచించారు. సేవాలాల్ చరిత్రను దేశవ్యాప్తంగా అందరూ తెలుసుకునేలా భారతీయ జనతా పార్టీ కృషి చేస్తుందని అన్నారు. సేవాలాల్ మహారాజ్ జయంతిని జాతీయస్థాయిలో నిర్వహించాలని పార్లమెంటులో భారతీయ జనతా పార్టీ ఎంపీలు ప్రస్తావించారని, కేంద్ర మంత్రులకు వినతులు అందించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు తులసి ముఖేష్ ముదిరాజ్, రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి మద్ది రాజశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేషన్ అధ్యక్షులు పెండ్యాల నరసింహ, మాజీ కార్పొరేటర్లు నీలా రవి నాయక్, కీసర గోవర్ధన్ రెడ్డి, కీసర కృష్ణారెడ్డి, కీసర హరినాథ్ రెడ్డి, వేముల నరసింహ, ఇంద్రావత్ రవి నాయక్, గౌరీ శంకర్, అనిత ప్రభాకర్ రెడ్డి, చెవ్వ శ్రవణ్, బిజెపి సీనియర్ నాయకులు గాజుల మధు, ధ్యాసాని తిరుపతిరెడ్డి, జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులు చింతల రాఘవేందర్ ముదిరాజ్, కాశీరాం యాదవ్, తుమ్మల రమేష్, గోపీనాథ్, దాస్, సత్తయ్య, హరిత, అర్పిత, విక్కీ సాగర్, మనీష్ ముదిరాజ్ మరియు బంజారా కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నార్సింగిలో ముక్తీశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 15) : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని ముక్తీశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు ప్రకాష్‌గౌడ్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ధర్మకర్త పల్లె ప్రశాంత్ యాదవ్ ఆధ్వర్యంలో పునర్నిర్మిస్తున్న ఆలయాన్ని ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ దర్శించుకున్నారు. దేవాలయ పునః ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ.. ఆలయాన్ని భక్తుల సౌకర్యార్థం పునర్నిర్మించి ప్రతిష్టాపన చేయడం సంతోషంగా ఉందన్నారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఆలయంలో స్వామివారిని దర్శించుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు కిరణ్, కే.వినోద్, రామేశ్వరం నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

# విజేతలకు నగదు బహుమతుల ప్రదానం



మంచాల, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 15) : మండలంలోని ఆరుట్ల గ్రామంలో శ్రీ వేణుగోపాల స్వామి జాతర సందర్భంగా నిర్వహించిన గ్రామస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన విజేతలకు ఎమ్మెల్యే తనయుడు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మల్‌రెడ్డి అభిషేక్ రెడ్డి నగదు, బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా అభిషేక్ రెడ్డి మాట్లాడుతూ.. క్రీడలతో మానసికొల్లాసం, శారీరక దృడత్వం, కలుగుతాయన్నారు. టోర్నమెంట్‌లో గెలుపొందిన జట్లకు మొదటి బహుమతి రూ. 20 వేలు ( శ్రీరామ్ యూత్), రెండవ బహుమతి రూ. 15 వేలు ( పాండవ సేన క్లబ్) , మూడవ బహుమతి రూ. 10 వేలు ( విశ్వకర్మ జట్టు ) , నాలుగవ బహుమతి రూ. 5 వేలు ( యువసేన యూత్) జట్లకు నగదుతో పాటు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, మార్కెట్ కమిటి డైరెక్టర్ సాతిరి ఎల్లేష్, దాతలు సుంకరి జయంత్ గౌడ్, మారగోని మాసయ్య గౌడ్, గుడిమల్ల చంద్రయ్య, మార సురేష్, మాజీ ఎంపిటిసి కావలి శ్రీనివాస్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అద్యక్షులు సికిందర్ రెడ్డి, గ్రామస్థులు కుమార్, బుట్టి కృష్ణ, మార లక్ష్మణ్, గ్రామశాఖ అద్యక్షుడు భాషయ్య, కార్యదర్శి రమేష్, యూత్ కాంగ్రెస్ మండల అద్యక్షులు రాఘవ కురుమ, కంబాలపల్లి బుగ్గరాములు, చెరుకు నరసింహ క్రీడాకారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# బండోనిగూడ తాండలో ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు

★సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ సర్పంచ్, గిరిజన నేతలు, తాండవాసులు



నందిగామ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 15): నందిగామ మండలం బండోనిగూడ గ్రామపంచాయతి పరిధిలోని తాండలో గిరిజన , బంజారాల ఆరాధ్యులు సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వే డుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ సర్పంచ్ జెట్ట కుమార్, గిరిజన నేతలు, తాండవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని సేవాలాల్ చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించి భోగ్‌బండార్ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో చేపట్టారు. ఈ కార్యక్రమంలో బండోనిగూడ మాజీ సర్పంచ్ జెట్ట కుమార్, గిరిజన నేతలు, తాండవాసులు రవినాయక్, రామునాయక్, రమేష్‌నాయక్, తారియానాయక్, రాజునాయక్, రెడ్యానాయక్, శంకర్‌నాయక్, లక్ష్మణ్‌నాయక్, సూర్యనాయక్, వివిధ పార్టీల నాయకులు బండ మల్లేష్, జాలగూడెం సములయ్య, ఆర్.కె. జె. కుమార్, కొత్తూర్ బుచ్చయ్య, బండ నర్సింహులు, బండ కుమార్, బండ శ్రీను, బాగొల్ల కుమార్, జాలగూడెం శ్రీను తాండవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్ళాలి

- కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి
- కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ అధ్యక్షులుగా కత్తుల వెంకటేష్



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఫిబ్రవరి 15): కాంగ్రెస్ ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జీ, మాజీ ఎమ్మేల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సూచించారు. కందుకూరు మండలం కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ అధ్యక్షులుగా కత్తుల వెంకటేష్ నియమితుల్యారు. శనివారం నియోజకవర్గం ఎస్సీసెల్ అధ్యక్షులు గ్యారగారి శ్రీధర్, కెఎల్‌ఆర్ చేతుల మీదుగా నిమామకపత్రం అందుకున్నట్లు వెంకటేష్ తెలిపారు. ఈసందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ... మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని,ప్రతి గ్రామంలో క మిటీలు వేస్తానని పేర్కొన్నారు. నాపై నమ్మకంతో ఇట్టి బాధ్యతను అప్పగించిన కేఎల్‌ఆర్‌కు, రాష్ట్ర ఎస్సీసెల్ అధ్యక్షులు ప్రీతంకు, సీనియర్ నాయకులు దేప భాస్కర్‌రెడ్డి, పంది పెంటయ్య,శ్రీధర్,ఏనుగు జంగారెడ్డి, బొక్క జంగారెడ్డి,కృష్ణ నాయక్‌లకు ధన్యావాదాలు తెలిపారు. కార్యక్రమంలో అందుగుల సత్యనారాయణ, నింగని జంగయ్య, ఉపాధ్యక్షులు సయ్యద్ అజీజ్, తోట్ల బాను, శివగల్ల యాదయ్య, మందారి శ్రీనివాస్, డిల్లీ శ్రీధర్ ముదిరాజ్, దంతోజు నర్సింహచారీ, కంబాలపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి, ఉండేల బాబురావు, వరికుప్పల బాబు, గాదే కుమార్, ఆనేగౌని నీవీన్ గౌడ్, పిరికిరాల కుమార్, కత్తుల రాజశేఖర్, పగడాల సుధాకర్,కత్తుల శ్రీశైలం, మహేందర్, ఎగ్గిడి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మాన్ని పునరుద్ధరించిన నరసింహ స్వామీ

-మాజీ ఎంఎల్ఏ అంజయ్య యాదవ్



జిల్లేడు చౌదరి గూడ,ఫిబ్రవరి(మేజర్ న్యూస్): ధర్మం దారి తప్పు తుంటే ఆనాడు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామీ దానిని పునరుద్ధరించాలని మాజీ ఎంఎల్ఏ అంజయ్య యాదవ్ చెప్పారు. మండల పరిధిలోని ముష్టి పల్లి గ్రామంలో శనివారం జరిగిన స్వామి కళ్యాణోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుష్ట శిక్షణ కోసం మహా విష్ణువు ఎన్నో అవతారాలలో యుగ యుగాన జన్మించారని తెలిపారు.అందులో 10 దశవతారాలు ఉంటాయని అన్నారు. అందులో నాలుగవ అవతారం లక్ష్మీ నరసింహ స్వామీ అవతారమని అన్నారు.కార్య క్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు హఫీజ్, నాయకులు సత్య ప్రమోద్, బాబురావు, వెంకట్ రెడ్డి,నర్సింలు శ్రీశైలం, శివరాజ్ యాదవ్, హన్యా నాయక్, చంద్రశేఖర్, అంకం శేఖర్, మల్లేష్, రమేష్, గోవిందు, జంగయ్య, దీమ గణేష్, సాగర్, లింగం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అభ్యుదయనగర్ కాలనీలో విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తాం : అధికారులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 15) : రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అభ్యుదయనగర్ కాలనీలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చొరవ చేపడుతామని సర్కిల్ విద్యుత్ శాఖ సూపరిండెంట్ ఇంజనీర్ డి.శ్రీరామ్ మోహన్, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ జి.సత్యనారాయణ, లైన్ ఇన్‌స్పెక్టర్ నరేందర్‌లు అన్నారు. శనివారం అభ్యుదయనగర్ కాలనీ, ఇంద్రారెడ్డి నగర్ కాలనీలలో విద్యుత్ సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. స్థానికంగా విద్యుత్ విభాగం అధికారులతో చర్చిస్తామన్నారు. ఎక్కడెక్కడ ఎలాంటి సమస్యలు తలెత్తుతున్నాయో తెలుసుకొని వాటిపై దృష్టి సారిస్తామని హామీ ఇచ్చారు. కాలనీలలో పలు ప్రాంతాల్లో తక్కువ ఎత్తు కేబుల్స్ తీగలు, ఇంటర్మీడియెట్ పోల్స్, త్రీ ఫేజ్ విద్యుత్ లైన్ పొడిగింపులు, రోడ్డు మధ్యలో స్తంభాలు మొదలైన విషయాలు వివరించారు. వెంటనే సమస్యలు పరిష్కరిస్తానని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నరేందర్ నాగుల, నరేందర్ బాబు, విజయ్ శామ్యూల్, ఆనంద్, రమణ, ధనరాజ్, అశోక్, జాకబ్, బాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కోసం జీవితాన్ని ధారపోసిన ధర్మభిక్షం



చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 15)ః ప్రజల కోసం తన జీవితాన్ని దారపోసిన గొప్ప నాయకుడు బొమ్మగారి ధర్మబిక్షం అని గీతాపనివాళ్ల సంఘం రాష్ట్ర నాయకులు సుధాకర్‌గౌడ్, సుభాన్‌గౌడ్, కృష్ణాగౌడ్ తెలిపారు. బొమ్మగారి ధర్మబిక్షం 103వ జయంతి వేడుకలు శనివారం చేవెళ్లలో నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రజల మనిషి, స్వాతంత్ర్య సమరయోదుడు, ప్రజల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు.అతని ఆశయాల కోసం ప్రతి ఒక్కరు కట్టుబడి ఉండాలని సూచించారు. ఈకార్యక్రమంలో నాయకులు సత్తిరెడ్డి, మంజుల, శివసాయి, కిరణ్‌గౌడ్, వెంకటేష్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

# విద్యార్థులు చట్టాలపై అవగాహన ఉండాలి

● తాండూరు జూనియర్ జడ్జి శివలీల



సమావేశంలో మాట్లాడుతున్న తాండూరు జూనియర్ జడ్జి శివలీల


సమావేశంలో మాట్లాడుతున్న తాండూరు డిఎస్పి బాలకృష్ణారెడ్డి

యాలాల మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 15)ః విద్యార్థులకు చదువుతో పాటు చట్టాలపై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని తాండూరు జూనియర్ సివిల్ జడ్జి శివలీల అన్నారు. శనివారం మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో అగ్గనూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తాండూరు జూనియర్ సివిల్ జడ్జి శివలీల మాట్లాడుతూ... విద్యార్థులు మంచి అలవాట్లు అలవర్చుకోవాలని, ఏడాది పదవ తరగతి ఉత్తమ ఫలితాలు సాధన కోసం ఇప్పటి నుంచి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని క్రమశిక్షణతో విద్యార్థులు చక్కగా చదువుతూ లక్ష్యాలను నిర్ధేశించుకుని ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని ఆకాంక్షించారు. తాండూర్ డిఎస్పి బాలకృష్ణ రెడ్డి న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడుతూ..మహిళల రక్షణ భద్రతకి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని షిటీమ్ డీఎస్పీ అన్నారు. శనివారం ఈవ్ టీజింగ్, పోక్సో,షీ టీమ్స్, మహిళ చట్టాలు, భద్రత, ఆత్మహత్యలపై, ట్రాఫిక్ రూల్స్, ర్యాగింగ్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, అమ్మాయిలను వేధింపులు, చదువుపై శ్రద్ధ, సెల్ ఫోన్ వినియోగం వల్ల ఏర్పడే అనర్థాలు మొదలగు విషయాలపై అవగా హన కల్పించారు. ఎస్ఐ గిరి మాట్లాడుతూ... సమాజంలో జరు గుతున్న పరిణామాల పట్ల మహిళలు,బాలికలు అప్రమత్తంగా ఉండాలని అన్నా రు. ఉన్నత శిఖరాలు అధిరోహించటానికి చదువు తప్ప వేరే మార్గం లేదన్నారు. విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదివి వృత్తిలో నైపుణ్యత సంపాదించుకు ని మంచి ఉద్యోగాల్లో స్థిరపడాలన్నారు. అమ్మాయిలని ఎవరైనా వేధింపులకు గురి చేసిన ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ చేసినట్లు అయితే వెంటనే షీ టీమ్ డయాల్ 100, లేదా1098 స్థానిక పోలీసులకు ధైర్యంగా ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని అని సూచించారు. ఏటు వంటి విషయాలు ఉన్న తల్లిదండ్రుల ద్వారా ధైర్యంగా పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ తాండూర్ రూరల్ సీఐ నగేష్, యాలాల ఎస్ఐ గిరి, న్యాయవాదులు ప్రేమ్ కుమార్ జిలాని,సుదర్శన్, రాము గౌడ్,జిల్లా మత్స్యకా ర సహకార సంఘం అధ్యక్షులు శ్రీధర్, మాజీ సర్పంచ్ భీమప్ప,మండల యువజ న కాంగ్రెస్ అధ్యక్షులు వీరేశం,అడ్వకేట్స్ సిబ్బంది,ఉపాధ్యాయులు విద్యార్థులు, పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి



కొడంగల్, ఫిబ్రవరి 15 (మేజర్ న్యూస్): గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలను శనివారం కొడంగల్‌లో ఘనంగా జరుపుకున్నారు. గిరిజన సంఘం నాయకుల ఆధ్వర్యంలో కొడంగల్ పట్టణంలోని వినాయక చౌరస్తా నుంచి పట్టణ శివారులోని బంజార భవన్ వరకు ర్యాలీ నిర్వహించారు. బంజార భవన్ దగ్గర శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి గిరిజన సోదరులు పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. సేవాలాల్ జయంతిలో పాల్గొన్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్ మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ ఆనాడు బంజార జాతి పరువు ప్రతిష్టల గురించి ముందుగానే ఊహించి అహింస సిద్ధాంతానికి పునాది వేసి ఆచరించి చూపారని, ప్రతీ ఒక్కరూ సేవాలాల్ మహారాజ్ అడుగు జాడల్లో నడవాలన్నారు. సేవాలాల్ మహారాజ్ బోధనల ద్వారా బంజార జాతి పురోగమిస్తుందన్నారు. కుల మత, వర్గ విభేదాల కతీతంగా ప్రతీ ఒక్కరూ మహానీయుల ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. గిరిజనుల సంక్షేమం, అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అన్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు శివ చౌహాన్, ప్రధాన కార్యదర్శి, మాజీ కౌన్సిలర్ శంకర్‌నాయక్, రెడ్యానాయక్, ధాక్యానాయక్, తార్యా నాయక్, రవినాయక్, సంతోష్, శంకర్‌నాయక్, రాంచందర్, భానునాయక్, దేశ్యనాయక్, రాములునాయక్, రాజునాయక్, పాండునాయక్, మోతిలాల్ నాయక్, సోమ్‌నాథ్, నెహ్రూనాయక్, హిర్యానాయక్, నియోజకవర్గ గిరిజన సోదరులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న సెల్ ఫోన్‌లను అప్పగిస్తున్న ఎస్ఐ శ్రీధర్‌రెడ్డి



సెల్ ఫోన్‌లు అందచేస్తున్న ఎస్ శ్రీధర్‌రెడ్డి

పెద్దేముల్ , మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 15): పోగొట్టుకున్న సెల్ ఫోన్‌లను వెతికి వ్యక్తులకు అప్పగించిన సంఘటన శనివారం పెద్దేముల్ పోలీస్ స్టేషన్ పరిదిలో జరిగింది. ఎస్ఐ శ్రీధర్‌రెడ్డి తెలపిన వివరాలు ఇలా ఉన్నాయి. 4, 5 నెలల క్రితం పెద్దేముల్ మండల మంబాపూర్ గ్రామానికి చెందిన వై. రమేష్, ,బుద్దారం గ్రామానికి చెందిన ఎం శ్రీనివాస్, గాజీపూర్ గ్రామానికి చెందిన కల్వ రవి , హన్మాపూర్ గ్రామానికి చెందిన హన్మంతు, తాండూరుకు చెందిన కృష్ణ, ఎక్మాయి గ్రామానికి చెందిన టి. శ్రీనివాస్ , పెద్దేముల్ గ్రామానికి చెందిన వలీ, రమేష్‌లు నాలుగు నెలల క్రితం సెల్ ఫోన్ పోయిందని పెద్దేముల్ పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశారు. పెద్దేముల్ పోలీసులు సీఈఐఆర్ అప్లికేషన్ ద్వార మొబైల్ ఫోన్‌ను ట్రాక్ చేశారు.దానిని విచారణ చేసి పట్టుకోని శనివారం అట్టి యజమానులకు పెద్దేముల్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ శ్రీధర్‌రెడ్డితో పాటు పోలీస్ సిబ్బంది వారికి పోయిన ఫోన్‌లను రికవరి చేసి అప్పగించడం జరిగిందని ఎస్ఐ తెలియచేశారు. సెల్ పోన్‌లు ఎవరైన దొంగతనం చేసిన, ఎక్కడైన పోగొట్టుక పోయిన వెంటనే పూర్తి వివరాలతో పోలీస్ స్టేషన్‌లో నమోదు చే స్తే అట్టి సెల్ ఫోన్‌ను సీఈఐఆర్ ద్వార పట్టుకోని ఇవ్వడం జరుగుతుందన్నారు.

# కొటాలగూడలో సేవాలాల్ మహరాజ్ జయంతి


జయంతి వేడుకల్లో పాల్గొన్న గ్రామ పెద్దలు

వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 15)ః గిరిజనుల ఆరాధ్యదైవం శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ ను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు రమేష్ నాయక్,కోటాల గూడ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాఘవన్ నాయక్ అన్నారు. శ్రీ సంత్ సేవాలాల్ 286వ జయంతి సందర్భంగా శనివారం వికారాబాద్ మండల పరిధిలోని కోటాలగుడ గ్రామంలో శ్రీ సేవాలాల్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొదటగా శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్, భవాని మాతకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ ప్రతి ఒక్కరికి ఆదర్శమన్నారు. హిందువులను సంఘటితం చేసేందుకు ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు. శ్రీ సంత్ సేవాలాల్ భవాని మాత భక్తుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పూజారి బీమ్లా నాయక్ సేవ్య నాయక్,రత్యా నాయక్, రూప్లానాయక్, లక్ష్మణ్ నాయక్ తదితరులు ఉన్నారు.

# గిరిజన ఆరద్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## – మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి


ప్రత్యేక పూజలో పాల్గొన్న మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 15) : గిరిజన ఆరద్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని పోచారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ, నారపల్లి వీకర్ సేక్షన్(ఎం.ఎస్.ఆర్) కాలనీలో శనివారం సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి సందర్భంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొండల్ రెడ్డి మాట్లాడుతూ గిరిజనుల అభ్యునతి కోసం నిరంతరం కృషి చేసిన మహానియుడు సంత్ సేవాలాల్ మహారాజ్ అని అన్నారు. ఆయన అడుగుజాడలలో యువత నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ నానవత్ రెడ్యా నాయక్, మాజీ కౌన్సిలర్లు సుర్వి సుధాలక్ష్మి శ్రీనివాస్, సుర్వి రవీందర్ గౌడ్, నాయకులు బోయపల్లి సత్తిరెడ్డి, కె.ఎం.రెడ్డి, అబ్బువతిని నరసింహా, ఆకిటి బాల్‌రెడ్డి, జితేందర్ నాయక్, అక్రమ్ అలీ, తిలక్, సంతోష్ నాయక్, ఆయోధ్య, సురేష్, ప్రవీన్, బంజారా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఐ డేవిడ్ విజయ్ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన హోంగార్డు చాంద్‌పాషా


పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం.

వికారాబాద్,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 15)ః వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆర్ఐగా విధులు నిర్వహిస్తున్న జిల్లా హోంగార్డ్ ఇంచార్జ్, అదేవిధంగా ఏ ఆర్ హెడ్‌క్వాటర్ అడ్మిన్ ఇంచార్జ్ ఆర్ఐ డేవిడ్ విజయ్ ఆయన సతీమణి నిషితలకు వికారాబాద్ జిల్లా హోంగార్డ్ తరఫున సన్మానం చేసి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర హోంగార్డ్స్ ఆర్గనైజ్ సెక్రెటరీ చాంద్ పాషా, కృష్ణ ,విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

# జుంటుపల్లి రామస్వామి క్షేత్రంలో భక్తులకు అన్నదానం


భక్తులకు అన్నదానం, ప్రసాద వితరణ

యాలాల మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 15)ః మండలం తాండూరు నియోజకవర్గంలో ప్రసిధిగాంచిన జుంటుపల్లి శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ప్రతి శనివారం మాదిరిగానే భక్తులు నాగర్ కర్నూల్ జిల్లా గుంత కోడూరు గ్రామనికి చెందిన వరాల నరేష్ దంపతులు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. ఆలయంలో ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు వదిరాజ్ జోషి వేదమంత్రోచ్ఛారణలతో అభిషేకం నిర్వహించి మరేన్నో సేవా కార్యక్రమాలు చేపట్టాలని మనసారా ఆశీర్వదించి తీర్ధ ప్రసాదాలను అందజేశారు. ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదన్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపమన్నారు. ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లోకాల వెంకటమ్మ, గోపాల్ తదితరులు భక్తులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుతో తల్లిదండ్రులు మృతి చెంది అనాథలైన పిల్లలకు రూ.9.50లక్షల ఫిక్స్ డిపాజిట్, బుక్ అందజేసిన కలెక్టర్ ప్రతీక్ జైన్...



చిన్నారులకు బుక్స్,పెన్నులు అందజేస్తున్న దృశ్యం.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 15):వికారాబాద్ జిల్లా కోడంగల్ నియోజక వర్గం దౌల్తాబాద్ మండలం గోకాపస్లబాద్ గ్రామంలో 2017 సంవత్సరంలో పిడుగు పడి తల్లి తండ్రులు (వెంకటప్ప, గోవిందమ్మ) ఇద్దరిని కోల్పో యిన ఇద్దరు చిన్నారులకు ప్రభుత్వం అందజేసిన 9.50 లక్షల రూపాయల ఫిక్స్ డిపోసిట్ ఖాతా పుస్తకాలను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ చిన్నారులకు అందజేశారు.శనివారం కలెక్టర్ ఛాంబర్ నందు గోకాపస్లబాద్ గ్రామం లో తల్లి తండ్రిని కోల్పోయి అనాథలు గా మిగిలిన చిన్నారులు పవన్ 9 సం , అర్చన 4 సం వయస్సు గల చిన్నారులకు 9.50 లక్షల రూపాయల ఫిక్స్ డిపోసిట్ ఖాతాలో ప్రతి నెల వచ్చే ఇంట్రస్ట్ అమౌంట్ నెల వారి ఖర్చుల కోసం వారి వారి ఖాతాలో జమ అయ్యే విదంగా ఏర్పాటు చేశామన్నారు. అదేవిదంగా సెంట్రల్ డిపార్టుమెంటు స్పానసర్ స్కీం ద్వార ప్రతే నెల వచ్చే 4000/- రూ .లు కూడా వారి ఖాతా నందు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్బంగా కలెక్టర్ పిల్లలతో బాగా చదువుకోవాలని, నోట్ బుక్స్, పెన్నులు అందజేశారు.ఈ కార్యక్రమం లో అసిస్టెంట్ ట్రైని కలెక్టర్ ఉమహారతి, డి సెక్షన్ సుపరిండెంట్ వెంకటేశ్వరి, పిల్లల నాన్నమ్మ బాలమ్మ ఉన్నారు.

# జీనోం వ్యాలీకి ప్రత్యామ్నాయంగా రహదారి

## భూసేకరణపై జిల్లా కలెక్టర్ గౌతం సమీక్ష

మేడ్చల్ జిల్లా ప్రతినిది, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 15):
మేడ్చేల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం పోట్రూ షామిర్ పేట మండలం తుర్కపల్లి లోని జీనోం వ్యాలీ మెయిన్ రోడ్డు నుండి తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రీయల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టీఎస్ఐఐసి) పార్కుకు వెళ్లే ప్రత్యామ్నాయ రహదారి ఏర్పాటుకు భూసేకరణ నిమిత్తం క్షేత్రస్థాయిలో శనివారం పరిశీలన చేశారు.ఈ సందర్భంగా కలెక్టరు గౌతం ప్రస్తుత రహదారి మ్యాప్‌లను పరిశీలించి, మురారిపల్లి గ్రామ ప్రజల అభిప్రాయాలను స్వీకరించారు. భూసేకరణపై గ్రామస్థులకు అవగాహన కల్పిస్తూ, వారి సూచనలు, అభ్యంతరాలను అడిగి తెలుసుకున్నారు.ప్రజయ్ వాటర్‌ఫ్రంట్ సమీపం నుండి రహదారి కోసం అనువైన స్థలాన్ని గుర్తించారు.
పరిశీలించిన మార్గం అనుసంధాన రహదారిగా అభివృద్ధి చేయాలని అధికారులు భావిస్తున్నారు. ఈ రహదారి నిర్మాణం పూర్తయితే పరిశ్రమలకు రవాణా సౌలభ్యం పెరగనుంది.ఈ పర్యటనలో కీసర ఆర్డీఓ వెంకట ఉపేందర్ రెడ్డి, సంబంధిత రెవెన్యూ అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



గ్రామస్తులతో కలసి కలెక్టర్ రహదారి మ్యాపులను అధికారులతో పరిశీలన.

# తుమ్మాలూర్ రోడ్డు పనులను వేంటనే పూర్తి చేయాలి

## ● రోడ్డు పనులను పూర్తి చేయాలని రోడ్డుపై తుమ్మలూరు గ్రామస్తులు ధర్నా

మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 15): తుమ్మలూరు నుండి మహేశ్వరం వరకు రెండు సంవత్సరాలు గడుస్తూ రోడ్డు పనులు అసంపూర్ణంగా ఉండడంవల్ల ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారని గ్రామస్తులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. శని వారం తుమ్మలూర్‌లో రోడ్డుపై రాసారోకో చేవారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ..గతంలో కూడా రోడ్డు పనులు ఇలానే పెండింగ్ ఉండటంతో గ్రామ యువత శ్రీశైలం హైవే మీద భారీ నిరసన కార్యక్రమం చేపట్టి, సంబంధిత అధికారాలని, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని కలవడంతో స్పందించిన అధికారులు గత సంవత్సరం రోడ్డు పనులు ప్రారంభించారు, కానీ పూర్తిచేయాల్సిన 5 కిలోమీటర్ల రోడ్డు పనులకి గాను కేవలం 2.5 కిలోమీటర్లు రోడ్డు మాత్రమే వేయటం జరిగింది.ఇప్పటికి కూడా మిగతా రెండు 2.5 కిలోమీటర్ల రోడ్డు పనులు పూర్తి చేయకపోవడంతో, ప్రతినిత్యం ఎన్నో ఇబ్బందులని ఎదుర్కొంటున్నామని, అనారోగ్య పాలవుతున్నామ న్నారు. రోడ్డు వేసే కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో రోడ్డు పనులు అర్ధాన్తరంగా నిలిపివేయ డంతో గుంతలు మయంగా, పూర్తి దుమ్ముతో కూడిన రోడ్డు పైన ప్రయాణిచటం వలన వారానికోసారి బండ్లని షెడ్డులకి తీసుకెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు.
తుమ్మలూరు నుండి తుమ్మలూరు గేట్ వరకు రోడ్డుకి ఇరువైపులా ఉన్న లైట్స్ కూడా సరిగా పనిచేయక పోవడంతో రాత్రి సమయాలలో ప్రయాణికులు అనేక ప్రమాదాలకి గురౌతున్నరన్నారు. కాబట్టి సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకొని రోడ్డుకి ఇరువైపులా ఉన్న లైట్స్ వెలిగేలా చర్యలు తీసుకోవలన్నారు.
ప్రభుత్వ ఉన్నత పాఠశాల కూడా రోడ్డుకి దగ్గరగా ఉండటంతో వాహనాల దుమ్ము పూర్తిగా స్కూల్ లోపలికి వెళ్తుండటంతో విద్యార్థులు తరగతులు సరిగా వినలేక, అలాగే మధ్యాహ్న భోజనం కూడా చేయలేని పరిస్థితులలో ఉన్నారన్నారు. ప్రభుత్వ అధికారులకి, ప్రజాప్రతినిధులకి ఎన్ని సార్లు ఈ రోడ్డు పరిస్థితి గురించి విన్నవించిన ఎలాంటి స్పందన లేదన్నారు..ప్రభుత్వాలు మారుతున్న, అధికారులు మారుతున్న మా గ్రామానికి వెళ్లే రోడ్డు పరిస్థితిని పట్టించుకునే వాళ్ళు మాత్రం కరువయ్యారని తుమ్మలూరు గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారంలోగా తుమ్మలూరులో పెండింగ్ లో ఉన్న రోడ్డు పనులని పూర్తి చేయాలని, లేదంటే ఇంకా పెద్ద ఎత్తున ధర్నా చేయాల్సి ఉంటుందన్నారు. నిరసన కార్యక్రమంలో తుమ్మలూరు గ్రామ యువత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



రోడ్డు పై ధ ర్న చేస్తున్న గ్రామస్తులు

# ప్రభుత్వ పనితీరును ఎండ కట్టాలి...: ప్రజల పక్షాన నిలువాలి



## ● పీర్జాదిగూడ బిఆర్ఎస్ నేతలకు కేసీఆర్ దిశా నిర్దేశం

మేడిపల్లి మేజర్ న్యూస్ ఫిబ్రవరి 15: ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చకుండా ప్రజలను పక్కదారి పట్టిస్తున్న తీరును ఎండగడుతూ ప్రజల పక్షాన నిలువాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పీర్జాదిగూ డ నేతలకు దిశా నిర్దేశం చేశారు. ఈ మేరకు శనివారం పీర్జాదిగూడ మాజీ మేయర్ ఆధ్వర్యంలో పలువురు మాజీ కార్పొరేటర్లు, ముఖ్య నేతలతో కలిసి అధినేత కెసిఆర్ ను కలిసి పలు అంశాలపై చర్చించినట్లు పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డితెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ గ్యారెంటీ ల పేరుతో ప్రజలను గారడీ చేస్తున్నారని, స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించా లంటే సీఎం రేవంత్‌కి వెన్నులో వణుకు పుడుతుందని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ గల్లంతైపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నేతలు దొంతి రి హరి శంకర్ రెడ్డి, కొల్తూరి మహేష్, లేతాకుల రఘుపతి రెడ్డి మధుసూదన్ రెడ్డి, రఘువర్ధన్ రెడ్డి,జావీద్ ఖాన్,జోగిరెడ్డి తదితరులు ఉన్నారు.




## ● గతంలో నోటీసులు... నేడు కూల్చివేతలు ● బోర్ స్థలంలో నిర్మించిన అక్రమ నిర్మాణాన్ని కూల్చేసిన అధికారులు

జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 15):ప్రజలకు ఉపయోగపడే బోర్ స్థలాన్ని కబ్జా చేసి,ప్రహరీ గోడను నిర్మించిన నిర్మాణాన్ని మున్సిపల్ అధికారులు నేలమట్టం చేశారు. జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ 20వ వార్డు ఫిరంగినాల సమీపంలో ఓ వ్యక్తి తన స్థలానికి ఆనుకొని ఉన్న, బోర్ స్థలాన్ని కబ్జా చేసి అక్రమంగా ప్రహరీ గోడను నిర్మించి, అందులో ప్లాస్టిక్ గోదామును ఏర్పాటు చేసుకున్నాడు. దీంతో గతంలో సూర్య నేటి దినపత్రికలో ఎవరొస్తే మాకేంటి... మేము దర్జాగా కబ్జా చేస్తాం అనే కథనం ప్రచారం అయింది. ఈ కథనానికి గతంలో ఉన్నత అధికారులు స్పందించి, మున్సిపల్ అధికారుల ద్వారా బోర్ స్థలం కబ్జా చేసిన వ్యక్తికి నోటీసులు అందజేశారు. ఫలితంగా కబ్జా చేసిన వ్యక్తి నుంచి ఎలాంటి వివరణ రాకపోవడంతో శనివారం జల్ పల్లి మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారిని హబీబున్నీస్సా, సిబ్బంది సిరాజ్ లతో కలిసి జేసిబి సహాయంతో బోర్ స్థలంలో నిర్మించిన ప్రహరీ గోడను కూల్చేశారు. ఈ సందర్భంగా టౌన్ ప్లానింగ్ అధికారిని మాట్లాడుతూ. అక్రమంగా ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేస్తే సహించేది లేదని అన్నారు. అలాంటిది ప్రజలకు ఉపయోగపడే బోరు స్థలాన్ని కబ్జా చేయడం నేరమని అన్నారు. ప్రభుత్వ స్థలాలు ఏవైనా వాటిని సంరక్షించే బాధ్యత తమపై ఉందన్నారు. కబ్జాలు చేస్తున్నాము. తమను ఎవ్వరు ఏమీ చేయలేరు, అనే ఆలోచన మానుకోవాలని కబ్జాదారులను హెచ్చరించారు. ప్రభుత్వ స్థలాన్ని కాపాడడం ఎంత బాధ్యతనో,కబ్జారాయులపై చర్యలు తీసుకోవడం కూడా అంతే బాధ్యతగా వ్యవహరిస్తామని తెలిపారు.

# అదాబ్ రెస్టారెంట్ ప్రారంభించిన భీం భరత్



రెస్టారెంట్‌ను ప్రారంభిస్తున్న భీంభరత్, నాయకులు

చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 15): చేవెళ్ల మున్సిపల్ పరిధిలో నిర్వాహకులు ఎండీ అజర్, ఎండీ ముస్తఫాలు నూతనంగా ఏర్పాటు చేసిన ఆదాబ్ రెస్టారెంట్‌ను శనివారం కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జీ పామెన భీంభరత్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వ్యాపార రంగాల్లో అభివృద్ది చెంది ఆర్థికంగా ఎదగలన్నారు.భోజన ప్రియులకు రుచికరమైన పదార్థాలు అందించాలని నిర్వాహకులకు సూచించారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల సహకార సంఘం చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మంగలి బాల్‌రాజ్, మాజీ సర్పంచులు బండారి శైలజాఆగిరెడ్డి, రెడ్డిశెట్టి మధుసూదన్‌గుప్తా, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్నగారి శ్రీకాంత్‌రెడ్డి, చేవెళ్ల సహకార సంఘం డైరెక్టర్ పైండ్ల మధుసూదన్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, మాజీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యులు మల్గారి మల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

## ధారూర్ ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్‌ను

# సస్పెండ్ చేసిన ఐజి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 15): ఇటీవల ఏసీబీ అధికారులకు లంచం తీసుకుంటూ పట్టుబడిన వికారాబాద్ జిల్లా ధారూర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్ ను సస్పెండ్ చేస్తూ మల్టీ జోన్- 2 ఐజి వి సత్యనారాయణ శనివారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు.



# అమ్మ ఆదర్శ పాఠశాల బిల్లు రాలేదంటు...

● పాఠశాలకు తాళం వేయడానికి వచ్చిన చైర్మన్ భర్త శ్రీనివాస్... ● త్వరల్లో బిల్లు వచ్చేలా చేస్తాం...?

● ఎంఈఓ నర్సింగ్‌రావు హామీ

పెద్దేముల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 15):ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ పథకం ద్వార పనులు చేసి , రికార్డులు చేయించిన సకాలంలో బిల్లులు అందటం లేదంటు అమ్మ ఆదర్శ కమిటి చైర్మన్ స్వరూప భర్త శ్రీనివాస్ పాఠశాలకు తాళం వెయ్యడానికి వెల్లిన సంఘటన శనివారం వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలంలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.పెద్దేముల్ మండల బుద్దారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటి చైర్మన్ స్వరూప భర్త శ్రీనివాస్ పాఠశాలల్లో పలు అభివృద్ధి పనులు చేయించాడు.పనులు కూడ పూర్తి అయ్యాయి.సంబందిత అధికారులు రికార్డులు కూడ పూర్తి చేశారు.బిల్లుల కోసం పలు మార్లు శ్రీనివాస్ సంబందిత ఉన్నతాధికారులకు కూడ విన్న వించాడు. దీంతో మండల విద్యాధికారి నర్సింగ్‌రావు, పాఠశాల ప్రదానో పాధ్యాయులు గాయత్రిలకు కూడ తమ గోడును పలు మార్లు తెలియచేశాడు. అయిన ఎవరికి చెప్పిన న్యాయం జరుగడం లేదంటు శనివారం పాఠశాలకు తాళం వెయ్యడానికి వెల్లాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న పాఠశాల హెచ్‌ఎం


పాఠశాలకు తాళం వేసేందుకు వెళ్లిన శ్రీనివాస్.

గాయత్రికి వెంటనే మండల విద్యాధికారి నర్సింగ్‌రావుకు ఫోన్ ద్వార సమాచారం అందచేశారు.వెంటనే ఎంఈఓ నర్సింగ్‌రావు , అమ్మ ఆదర్శ కమిటి చైర్మన్ భర్త శ్రీనివాస్ తో ఫోన్‌లో మాట్లాడి టెక్నికల్ వల్ల బిల్లు ఆలస్యం అయిందని, పూర్తి బిల్లు మూడు, నాలుగు రోజుల్లో వచ్చెల చేస్తామని హామి ఇవ్వడం తో శ్రీనివాస్ అక్కడి నుండి వెల్లి పోయాడు.మెత్తం రూ. 2లక్షలకు పైగ బిల్లు అయితే ఇప్పటి వరకు కేవలం రూ. 50వేలు వచ్చాయని, మిగిత డబ్బులు ఇంత వరకు రాలేదని,ఎవరికి చెప్పిన తమ గోడు పట్టదని, చేసిన పనులకు అప్పులు చేసి పనులు చేశామని శ్రీనివాస్ వాపోయాడు. ఇప్పటికైన వెంటనే ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరాడు.

## మంద కృష్ణ మాదిగను మర్యాదపూర్వకంగా కలిసిన మోమిన్ పేట ఎమ్మార్పీఎస్ నాయకులు



మోమిన్‌పేట్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 15)ః ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగను శుక్రవారం మోమిన్ పేట ఎమ్మార్పీఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు టి రవికుమార్ మాట్లాడుతూ... అన్నగారిన వర్గాల కోసం నిరంతరం పోరాడిన పోరాట యోధుడు మందకృష మాదిగ అని అన్నారు ఎస్సీ వర్గీకరణ పోరాటంలో నిరంతరము కృషి చేసి విజయం సాధించిన మహానీయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా మహిళా అధ్యక్షులు పుష్ప రాణి, ఎంఎస్పి వైస్ ప్రెసిడెంట్ తానేం నరసింహ, మోమిన్పేట సీనియర్ నాయకులు మానేయ, సమృద్ధి, పద్మమ్మ, ఎన్కతల గ్రామ అధ్యక్షులు సమ్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ మహారాజ్ యువ తరంకు ఆదర్శం

● ఆయన అడుగు జాడల్లో నడువాలి

● బీజేపీ నేత రమేష్ కుమార్ వెల్లడి



తాండూరు మేజర్ న్యూస్ (పిబ్రవరి 15)ః శ్రీ శ్రీ శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ యువతకు ఆదర్శం అని, యువత ఆయన అడుగు జాడల్లో నడువాలని బీజేపీ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులైన తాండూరు కు చెందిన ఉప్పరి రమేష్ కుమార్ పేర్కొన్నారు. శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో భాగంగా శనివారం నాడు జరిగిన వేడుకల్లో తాండూరు తో పాటు పెద్దేముల్, బషీరాబాద్. మండలాల్లో జరిగిన జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. మహారాజ్ త్యాగాలు మరువ లేనివి అని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పార్టీ ప్రభుత్వం గిరిజనుల కోసం ఎన్నోన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుంది అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం చొరవ తోనే ప్రతి గిరిజన తండాకు కరెంట్ సౌకర్యం ఏర్పడిందని అన్నారు. మున్ముందు మరెన్నో పథకాలను ప్రవేశపెట్టనున్నట్లు రమేష్ కుమార్ చెప్పారు. ఈ కార్యక్రమం లో గిరిజన నేతలతో పాటు బీజేపీ పార్టీ నేతలు పాల్గొన్నారు.

## మేడ్చల్ జిల్లాకు 20 మంది డీఎస్సీ – 2008

# ఉపాధ్యాయుల నియామకం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ ఫిబ్రవరి,15):మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లాకు డీఎస్సీ – 2008 ద్వారా ఎంపికైన 20 మంది ఉపాధ్యాయులు చేరుకున్నారు. వీరిలో 19 మంది తెలుగు మీడియం కు చెందిన వారు కాగా, ఒకరు ఉర్దూ మీడియంకు చెందినవారు.రాష్ట్ర పాఠశాల విద్యా శాఖ సంచాలకుల ఆదేశాల మేరకు, మేడ్చల్ విద్యా శాఖ అధికారి విజయ కుమారి శనివారం వీరిని జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ఎస్జీటీ పోస్టులలో కాంట్రాక్టు పద్ధతిలో నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామక ప్రక్రియలో మెరిట్ ఆధారంగా కౌన్సెలింగ్ నిర్వహించారని, అనంతరం ఉద్యోగ నియామక ఉత్తర్వులు అందించినట్లు డీ.ఈ.వో ఐ. విజయ కుమారి లో తెలిపారు.


## ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి


నివాళులు అర్పిస్తున్న నాయకులు

శామీర్‌పేట, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 15)ః
మూడు చింతలపల్లి మండలం లింగాపూర్ తాండ గ్రామంలో శనివారం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, సేవాలాల్ మహారాజ్ అనేక ప్రాంతాల్లో ప్రయాణించి లంబాడీల హక్కుల కోసం పోరాడారని, సమాజంలో మార్గదర్శకత్వం చూపిన గొప్ప తత్వవేత్తగా నిలిచారని పేర్కొన్నారు.అదనంగా, ఆయన బోధనలు ప్రజలకు స్ఫూర్తిగా నిలిచాయని, నేటి తరం యువత ఆయన సందేశాలను పాటించి సమాజ సేవా దిశగా ముందుకు సాగాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో డీసిఎంఎస్ వైస్ చైర్మన్ రామిడి మధుకర్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ జాం రవి, గోపి నాయక్, వంగా లక్ష్మారెడ్డి, సొసైటీ డైరెక్టర్లు భాహు సింగ్ నాయక్, నర్సింహులు గౌడ్, కొండా బిక్షపతి, నాయకులు మురళి గౌడ్, వేణుగోపాల్, గణేష్ గుప్తా, నర్సింహులు, రాములు నాయక్, సుధాకర్ నాయక్, శర్వా నాయక్, వీరేష్ నాయక్, శీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తాండూరు టౌన్‌లో సేవాలాల్ మహారాజ్ విగ్రహం ఏర్పాటు చేస్తాం

● ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెల్లడి



తాండూరు మేజర్ న్యూస్ (పిబ్రవరి 15)ః తాండూరు పట్టణంలో ని అనువైన ప్రాంతంలో శ్రీశ్రీ శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి అన్నీ చర్యలు తీసుకుంటా అని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి సందర్భంగా తాండూరు లో ఏర్పాటు చేసిన ఉత్సహలకు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... తాండూరు లో ఎక్కడినైనా మంచి స్థలాన్ని ఎంపిక చేస్తే అక్కడ ఏర్పాటు కు కృషి చేస్తా అని, ఇందుకు సంబంధించి స్థలాన్ని ఎంపిక చేయవలసిందిగా అధికారులకు ఆదేశిస్తా అని చెప్పారు. గిరిగజన కమినిటీ హాల్ పనులను కూడాపూర్తి చేస్తాం అని అన్నారు. సేవాలాల్ మహారాజ్ అందరికీ ఆదర్శం అని అన్నారు గిరిజనుల కోసం ఎన్నో త్యాగాలు చేశారు అని అన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు ధరసింగ్, డాక్టర్ సంపత్ కుమార్, ప్రభాకర్ గౌడ్, సునీత సంపత్, గిరిజన నేత వాసు పవర్ నాయక్., తదితరులు పాల్గొన్నారు.

## సద్గురు సేవాలాల్ మహారాజ్

# ప్రతి ఒక్కరికి ఆదర్శం

● మహారాజ్ సేవలు మరువలేనివి


● కాంగ్రెస్ పార్టీ నేత డాక్టర్ సంపత్ వెల్లడి


వేడుకల్లో పాల్గొన్న సంపత్

తాండూరు మేజర్ న్యూస్ (పిబ్రవరి 15)ః శ్రీ శ్రీ శ్రీ సద్గురు మహారాజ్ సేవలు మరువ లేనివి అని, ఆయన అందరికీ ఆదర్శం అని తాండూరు కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ప్రముఖ డాక్టర్ ఐన సంపత్ కుమార్ పేర్కొన్నారు. శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ 286జయంతి సందర్భంగా తాండూరులోని బాలాజీ హాస్పిటల్ దగ్గర ఉన్న మహారాజ్ విగ్రహం దగ్గర శనివారం నాడు జరిగిన ఉత్సహ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ చేసిన త్యాగాలఫలితమే గిరిజనుల్లో చైతన్యం వచ్చింది అని అన్నారు. వారి వారి తాండలను వారే పాలించుకుంటున్నారు. అని ఇది ఎంతో శుభ పరిణామం అని డాక్టర్ సంపత్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సంపత్ కుమార్ మహరాజ్ విగ్రహం కు పూల మాలలు వేశారు. ఈ కార్యక్రమం లో గిరిజన నేతలు వాసు పవర్ నాయక్, రాథోడ్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆలయ నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

## –అత్తెల్లి అనంత్‌రెడ్డి, డా.మల్గారి వైభవ్‌రెడ్డి





చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 15)ః ఆలయ నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని బీజేపీ మండల అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి, యువనాయకులు డా.మల్గారి వైభవ్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని తంగడపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయ స్వామి ఆలయానికి వైభవ్‌రెడ్డి రూ.1లక్ష, కిష్టాపూర్‌లో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయ స్వామి ఆలయానికి అత్తెల్లి అనంత్‌రెడ్డి రూ.50వేలు విరాళం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు దైవచింతన అలవర్చుకోవాలని సూచించారు. భగవంతుని స్మరిస్తే మనస్సు ప్రశాంతంగా ఉంటుందన్నారు. ఆలయాల నిర్మాణాలకు దాతలు ముందుకు రావాలని, నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సూచించారు. అనంతరం మండల పరిధిలోని ముడిమ్యాల గ్రామంలో ఓబీసీసెల్‌మండల అధ్యక్షులు సూర్యపేట శ్రీనివాస్‌గౌడ్ నిర్వహించిన శివస్వామి మహాపడి పూజలో వారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి, నాయకులు మచ్చేందర్‌రెడ్డి, గాజులగూడెం శ్రీనివాస్‌రెడ్డి, భార్గవ్‌రెడ్డి, నాగరాజుగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, త్రినేత్ర, ఆనంద్‌గౌడ్, సందీప్, శ్రీకాంత్‌రెడ్డి, అభిషేక్‌రెడ్డి, నితీష్‌రెడ్డి, అఖిల్‌రెడ్డి, తంగడపల్లి మాజీ సర్పంచ్ సత్తయ్యగౌడ్, బీజేపీ యూత్ అధ్యక్షులు విక్రమ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# అంగరంగ వైభవంగా జ్యోతిర్లింగ మహా పడిపూజ





జిల్లేడు చౌదరి గూడ,ఫిబ్రవరి15(మేజర్ న్యూస్): మండల కేంద్రం లోని వ్యాపార సముదాయంలో శుక్రవారం జ్యోతిర్లింగ మహా పడిపూజ అంగరంగ వైభవంగా జరిగింది. గురు స్వామి కమ్మరి భూపాళాచారి ఆధ్వర్యంలో జరిగిన పూజా కార్యక్రమం లో శివ స్వాములు ఆలపించిన భక్తి గీతాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా భూపాలా చారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రమ శిక్షణ, గురు భక్తి, తల్లి దండ్రుల సేవా, భగవంతుని పట్ల భక్తిని పెంచుకోవాలని అన్నారు. గోమాతను పూజించాలని తెలిపారు. కార్యక్రమంలో అన్న ప్రసాద దాత ఆకారం నాగరాజు కుటుంబ సభ్యులు,గంగా రామకృష్ణ, దయానంద్,బుచ్చయ్య, చిన్నయ్య, కొనరీ శ్రీనివాస్, యాదయ్య,అంజి, హరీష్, వెంకట్ రాం రెడ్డి, హుసేనయ్య, బగ్గయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 20న ఛలో హైదరాబాద్



చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 15)ః కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటిలు అమలు చేయాలంటూ ఈనెల 20న జరిగే ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం చేవెళ్ల డివిజన్ అధ్యక్షులు న్యాలట ఆశోక్ అన్నారు. మండల పరిధిలోని మడికట్టు గ్రామంలో శనివారం ఛలో హైదరాబాద్ వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వంద రోజుల్లో ఇచ్చిన ఆరు గ్యారంటిలను అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం 14నెలలు గడుస్తున్న హామీలను అమలు చేయకపోవడం ఏమిటని ప్రశ్నించారు. పేదలకు ఇండ్లు, రేషన్‌కార్డు, రూ.2లక్షల రుణమాఫీ ఇవ్వాలని, రైతు భరోసా రూ.15వేల నుంచి రూ.12వేలకు కుదించిందని ఆ డబ్బులు ఇవ్వడంలో విఫలమైందన్నారు. ఆరు గ్యారంటిల అమలుపై ఈనెల 20న చేపట్టిన ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఏఐకెఎంఎస్ నాయకులు బాల్‌రెడ్డి, కృష్ణాగౌడ్, సురేష్, గణేష్, సిద్దార్థ, జనార్ధన్‌రెడ్డి, చంద్రయ్య, రామయ్య, రఘుపతి, రాఘువేందర్, శ్రీనివాస్, దశరథ్, శేఖర్ తదితరులు ఉన్నారు.

# వేసవిలో విద్యుత్ సమస్య రాకుండా చూడాలి

- రైతులకు 24గంటల కరెంట్ ఇవ్వాలి
- విద్యుత్ ఏడీకి విన్నవించిన బీజేపీ నాయకులు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 15)ః వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలకు, రైతులకు విద్యుత్ సమస్య తలెత్తకుండా చూడాలని బీజేపీ మండల అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి, యువనాయకులు డా.మల్గారి వైభవ్‌రెడ్డి అన్నారు. చేవెళ్ల మండలంలో నిత్యం కరెంట్ సమస్యలు ఎదురవుతున్నాయని, విద్యుత్ సమస్యలు రాకుండా చూడాలని శనివారం విద్యుత్ ఏడీకి విన్నవించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... రానున్న వేసవికాలంలో ఎండాల తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉందని, వేసవిలో విద్యుత్ సమస్య రాకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. చేవెళ్ల మండలంలో నిత్యం కరెంట్ సమస్య ఎదురవుతుందని, రైతుల పోలాలకు కరెంట్ ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి ఉందని, రైతులకు 24గంటల కరెంట్ ఇవ్వాలని కోరారు. వేసవిలో రైతులకు, సామన్య ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఏడీ దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందిస్తూ మండలంలో కరెంట్ సమస్య రాకుండా చూస్తామని, ఎక్కడైన విద్యుత్‌సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈకార్యక్రమంలో బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి, నాయకులు మచ్చేందర్‌రెడ్డి, గాజులగూడెం శ్రీనివాస్‌రెడ్డి, భార్గవ్‌రెడ్డి, నాగరాజుగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, త్రినేత్ర, ఆనంద్‌గౌడ్, సందీప్, శ్రీకాంత్‌రెడ్డి, అభిషేక్‌రెడ్డి, నితీష్‌రెడ్డి, అఖిల్‌రెడ్డి, తంగడపల్లి మాజీ సర్పంచ్ సత్తయ్యగౌడ్, బీజేపీ యూత్ అధ్యక్షులు విక్రమ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 15)ః రోడ్డుపై వెళ్తున్న కుక్కను తప్పించబోయి అదుపుతప్పి బోల్తా పడిన ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన బెంగుళూర్–ముంబాయి లింక్ రోడ్డు చేవెళ్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... మండల పరిధిలోని ఎన్కేపల్లి గ్రామానికి చెందిన బేగరి పాండు(35) డ్రైవర్‌గా పనిచేస్తూ చేవెళ్ల పట్టణంలో భార్యపిల్లలతో కలిసి నివాసం ఉంటున్నాడు. శుక్రవారం సాయంత్రం గ్రామానికి వెళ్లి తిరిగి రాత్రి 9గంటల సమయంలో చేవెళ్లకు వస్తుండగా దేవునిఎర్రవల్లి గేట్ సమీపంలోకి రాగానే కుక్క అడ్డు రావడంతో కుక్కను తప్పించబోయి బైక్‌పై వెళ్తున్న పాండు అదుపుతప్పి రోడ్డుపై పడటంతో తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. వాహనదారులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. భార్య పుష్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ భూపాల్ శ్రీధర్ తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కూతుళ్లు, ఒక కొడుకు ఉన్నారు.

# బీజేపీలో ఆధ్వర్యంలో సంత్‌సేవాలాల్ జయంతి




కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఫిబ్రవరి 15): బంజార ఆరాధ్యదైవం శ్రీ సంత్‌సేవాలాల్ 286 జయంతిని బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. శనివారం సేవాలాల్ జయంతిని పురస్కరించుకుని మండలంలోని గుమ్మడవెల్లిలో బీజేపీ బూత్ అధ్యక్షులు తాళ్ల విష్ణుగౌడ్, నాగటి రాజు, గ్రామ శాఖ అధ్యక్షులు ఏకుల మల్లేష్ ఆధ్వర్యంలో సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గౌర ప్రభాకర్,సింగిల్ విండో డైరెక్టర్ గౌర వెంకటేష్, గ్రామ పెద్దలు కె.భద్రయ్య, పల్స కృష్ణ, నాయకులు ఏ.వెంకటేష్ గౌడ్, శ్రీశైలం, కె.యాదయ్య, ఎస్.మోతిలాల్, ఎస్.సురేష్,ఆర్.గణేష్,సంతు నాయక్,జె.రాజు నాయక్,యు.రమేష్,ఎస్.శ్రీకాంత్, ఎస్.భసవలింగం, గడిగ శ్రీనివాస్ గౌడ్, ఏ.తిరుపతయ్య, టి.సత్తయ్య,గ్రామస్తులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ ఉత్సవాలలో పాల్గొన్న తీగల కృష్ణారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 15): మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్లోని లెనిన్ నగర్ లో జరిగిన శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో మహేశ్వరం మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి మాజీ ఎంపీ అజిత్ పాషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తీగల మాట్లాడుతూ... గిరిజన ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ సమాజ శ్రేయస్సు కోసం చూపించిన మార్గం ఆదర్శనీయమని కొనియాడారు. ఆ మహనీయుడు జయంతి సందర్భంగా గిరిజన బిడ్డలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పలువురు నాయకులు కార్యకర్తలు బంజారా బిడ్డలు, మహిళలు నేతలు తదితరులు పాల్గొన్నారు.

# శనివారం నుండి డే బై డే మంచినీళ్లు

## నందిహిల్స్ కాలనీవాసులకు మంచినీటి సరఫరా ప్రారంభం



బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 15): మీర్పేట్ నంది హిల్స్ కాలనీ వాసులందరికీ శనివారం మంచినీటి సరఫరా డే బై డే వచ్చే టట్లు మాజీ మంత్రి చేతుల మీద ప్రారంభం చేశారు. సుమారు నంది హిల్స్ లో అనగానే 100 ఎకరాలు వెంచర్లో 300 గజాలవి 1,400 ప్లాట్లు నీటి సమస్యతో ఉన్న సందర్భాలలో నంది హిల్స్ కాలనీకి నాటి విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పుడు మంచినీటి సమస్యలను దృష్టిలో పెట్టుకొని 20 లక్షల లీటర్ల వాటర్ ట్యాంకు నిర్మాణానికి దోహదం చేశారు. నంది హిల్స్ రోడ్ నెంబర్ 18 లో నాలుగు కోట్లతో పని చేపట్టడం జరిగిందినీ,ట్యాంకు రెండు నెలల క్రితం పూర్తి అయింది. సబితా ఇంద్రారెడ్డి డిసెంబర్లో విజిట్ చేసి రోజు విడిచి రోజు నీటి కోసం అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 15వ తేదీ శనివారం నుండి రోజు విడిచి రోజు మీరు ఇవ్వడం జరుగుతుందని నంది హిల్స్ కాలనీవాసులు చాలా సంతోషంతో సబితా ఇంద్రారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, కాలనీ బి ఆర్ ఎస్ ఇన్చార్జి రామిడి నర్సిరెడ్డి, కాలనీవాసులు, బి ఆర్ ఎస్ కార్యకర్తలు అభిమానులు యువకులు మహిళలు పాల్గొన్నారు.

# జ్ఞానం వయస్సు నుండి కాదు, విద్య, అభ్యాసం నుండి వస్తుంది

● జిల్లా ఎస్పీ శ్రీ కె.నారాయణ రెడ్డి

● ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ అధికారులకు 15 రోజుల పాటుగా మొబిలైజేషన్ శిక్షణ కార్యక్రమం ప్రారంభం



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 15): జ్ఞానం వయసు నుండి కాదు విద్య మరియు అభ్యాసం నుండి వస్తుందని జిల్లా ఎస్పీ కే. నారాయణరెడ్డి తెలిపారు. శనివారం జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ నందు ఏర్పాటు చేసిన "మొబిలైజేషన్" ప్రారంభోత్సవ కార్యక్రమం లోముఖ్య అతిధిగా పాల్గొనడం జరిగింది. పోలీస్ ప్రాథమిక శిక్షణ లో ఇచ్చినటువంటి శిక్షణను, నిర్వర్తించాల్సిన విధులలో ఎలాంటి లోటుపాటులు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రతలు, చేయకూడని పనులు గురించి, పోలీస్ మాన్యువల్ లో ఉన్న విధంగా తమ కర్తవ్య విధులను నిర్వహించడం కొరకు మరియు పోలీస్ అధికారులలో నూతన ఉత్తేజం తీసుకోరావడం కొరకు జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ అధికారులకు మొబిలైజేషన్ శిక్షణ కార్యక్రమం ప్రతి సంవత్సరం 15 రోజుల పాటుగా ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమం ద్వారా ఏఆర్ పోలీస్ అధికారులకు ప్రాథమిక శిక్షణ (బేసిక్ ట్రైనింగ్)లో శిక్షణ ఇచ్చినటువంటి పరేడ్, ఫైరింగ్, లాఠీ డ్రిల్, మబ్ ఆపరేషన్ డ్రిల్, ఇండోర్ తరగతులు మొదలగు అంశాల పట్ల ప్రతి సంవత్సరం 15 రోజుల పాటుగా అన్నీ రంగాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ....పోలీస్ అధికారులు అందరూ ఇట్టి కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలని, ప్రాథమిక శిక్షణలో నేర్చుకున్న విషయాలను మళ్ళీ గుర్తుచేసు కోవాలని, పోలీస్ అధికారులు నిరంతరం ఏదైనా కొత్త విషయాలను నేర్చుకొనే అలవాటు చేసుకోవాలని, జ్ఞానం వయస్సు నుండి కాదు, విద్య మరియు అభ్యాసం నుండి వస్తుంది అని, ప్రతి ఒక్క సిబ్బంది ఈ కార్యక్రమం ద్వారా తమ తమ విధులకు సంబంధించి అన్నీ విషయాలను మరొకసారి క్లుప్తంగా నేర్చుకో వాలని, ప్రతి యొక్క పోలీస్ అధికారి క్రమశిక్షణతో ఉంటూ, తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ శాంతి భద్రతల రక్షణలో తమ పాత్రను పోషించాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ టివి.హనుమంత్ రావు, ఏఆర్ డిఎస్పి వీరేశ్, ఆర్ఐలు డేవిడ్,అంజాత్ పాషా, ఆర్ఎస్ఐ లు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో బ్యాంకుల పెండింగ్ రుణాలపై సమీక్ష సమావేశం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 15)ః మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాలోని మల్కాజ్ గిరి, ఉప్పల్, బోడుప్పల్, పీర్జాదిగూడ మునిసిపాలిటీలకు సంబంధించిన డిసెంబర్ 2024 త్రైమాసిక సమీక్ష సమావేశం శనివారం ఉప్పల్ జిహెచ్ఎంసి సమావేశ మందిరంలో నిర్వహించబడింది. ఈ సమావేశంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శివ ప్రసాద్, మున్సిపల్ ప్రాంతాలలో పేదరిక నిర్మూలన మిషన్ అధికారి అనిల్ కుమార్, సంబంధిత బ్యాంకింగ్ అధికారులు, ప్రభుత్వ అధికారులు, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ప్రతినిధులు, ఉప్పల్ జిహెచ్ఎంసి సిబ్బంది, మున్సిపల్ వనరుల వ్యక్తులు, కమ్యూనిటీ కో-ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

**సమీక్ష విషయాలు :**

★ ప్రధానమంత్రి ఉపాధి ఉత్పత్తి పథకం

★ ప్రధానమంత్రి విశ్వకర్మ

★ ప్రధానమంత్రి వీధి వ్యాపారుల ఆత్మనిర్భర్ నిధి

★ మైక్రో ఫుడ్ ఎంటర్ప్రైజెస్ అధికారికీకరణ ప్రధానమంత్రి పథకం

★ స్వయం సహాయక బృందాల పురోగతి

బ్యాంకుల పెండింగ్ రుణాలు – సమస్యలుసమావేశంలో బ్యాంకుల వద్ద పెండింగ్‌లో ఉన్న రుణాలు, ఇతర సమస్యలపై చర్చించి, ఈ నెలాఖరు నాటికి అన్ని పెండింగ్ అంశాలను పరిష్కరించేందుకు తగిన ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ పథకాలను వేగంగా అమలు చేయడం ప్రధాన లక్ష్యంగా ఈ సమావేశంలో నిర్ణయాలు తీసుకున్నారు.



# కాంగ్రెస్ నాయకులను కలిసిన... ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి



మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని కలిసిన జైపాల్ రెడ్డి

శామీర్‌పేట, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 15)ః మేడ్చల్ జిల్లా ఆర్టీఏ సభ్యులుగా ఇటీవల నియమితులైన భీమిడి జైపాల్ రెడ్డి శనివారం కాంగ్రెస్ నేతలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాజీ ఎమ్మెల్యే మలిపెల్లి సుధీర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్‌లను కలిసి అభినందనలు అందుకున్నారు. కాంగ్రెస్ నేతలు జైపాల్ రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతూ, ఆయన భవిష్యత్ బాధ్యతలను విజయవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. మేడ్చల్ జిల్లా అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని జైపాల్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామ దేవస్థానం చైర్మన్ లక్ష్మీనారాయణ, పలువురు కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు హాజరై, జైపాల్ రెడ్డికి అభినందనలు తెలియజేశారు.



డిసిసి అధ్యక్షులు హరి వర్ధన్ రెడ్డిని కలిసిన ఆర్టీఏ మెంబర్ జైపాల్ రెడ్డి

# రాకొండతండాలో శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి

దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 15)ః దోమ మండలపరిధిలో నిరాకొండ తండాలో బంజారాల ఆరాధ్యదైవం, ఆధ్యాత్మికవేత్త, సంఘ సేవకులు సద్గురు సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ 286 వ జయంతి సందర్భంగా రాకొండతండాలో లో పెద్ద ఎత్తిన అట పాట లతో బంజారా సోదరి, సోదరులు ర్యాలీ నిర్వహించారు. సేవాలాల్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తండావాసులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



జయంతి వేడుకల్లో పాల్గొన్న గ్రామస్తులు

# గొన్య నాయక్ తండాలో సిసి రోడ్డును ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 15)ః దోమ మండల పరిధిలోని గోన్య నాయక్ తండాలో పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి చొరవతో సిసి రోడ్డు పనులు ప్రారంభించిన మోత్కూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు కొత్తపేట ఆనంద్ కుమార్,మోత్కూర్ గ్రామ కమిటీ వైస్ ప్రెసిడెంట్, ఇందిరమ్మ కమిటీ సలహాదారుడు కారుకొండ చంద్రకాంత్ 5 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా సిసి రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల తాండల అభివృద్ధి కి కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడకే మరింత తండాలఅభివృద్ధి చెందుతున్నాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సూర్య నాయక్, బాల్య నాయక్, తండావాసులు,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సంఘం ఆధ్వర్యంలో లక్ష్మీ అనే పేద మహిళలకు 50 కిలోల బియ్యం అందజేత



దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 15)ః
దోమ మండల కేంద్రంలో దోమ 3 గ్రామ సంఘం ఆధ్వర్యంలో ఆసక్తి కలిగిన సంఘం మహిళల నుండి గుప్పెడు బియ్యం చొప్పున సేకరించిన 50 కిలోల బియ్యాన్ని లక్ష్మి అనే పేద మహిళకు పంపిణీ చేయడం జరిగింది. మహిళలు అందరు కలిసి గ్రంథాలయం దగ్గర మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో దోమ 3వ గ్రామ సంఘంలోని మహిళలు, మాజీ ఎంపిటిసి అనిత యాదయ్య గౌడ్, అధ్యక్షులు, వి ఓఏ చంద్రశేఖర్, సుజాత, గ్రామ సంఘం అధ్యక్షురాలు జ్యోతి, సీసీ జంగయ్య, ఎస్ ఇ ఆర్ పి ఆఫీస్ నుండి వచ్చిన సి ఆర్ పి లు,ఏ పి యం సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ గుడి నిర్మాణం కోసం విరాళం అందజేత

● పరిగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పట్లోళ్ల ప్రభాకర్ రెడ్డి, జన్మాండ్ల మల్లారెడ్డి



విరాళం అందజేస్తున్న దృశ్యం.

దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 15)ః శనివారం దోమ మండల పరిధిలో ని గుముడాల గ్రామంలో మాల కాలనీకి చెందిన ఆరాధ్య దైవమైన పోచమ్మ గుడి నిర్మాణం కోసం 50 వేల రూపాయలు విరాళం అందజేసిన పరిగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పట్లోళ్ల ప్రభాకర్ రెడ్డి, జన్మాండ్ల మల్లారెడ్డిమాల కాలనీకి సంబంధించిన సభ్యులు సమక్షంలో మాల దార చిన్న అంజిలయ్య,మాల శ్రీను,మాల అంజిలయ్య, ఆటో దస్తాయ్య,అంజిలయ్య, దార వెంకటేష్,పెద్ద రామయ్య, చిన్న రామయ్య, చంద్రయ్య,దస్తయ్య, అంజిలయ్య, లాలయ్య, వెంకటేష్,రామయ్య, అంజిలమ్మ,దోమ దాసయ్య, సమక్షంలో అందించచారు.

## కడ్తాల్ పాలశీతలీకరణ కేంద్రం మేనేజర్ రాధికకు ఘనంగా వీడ్కోలు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 15): కడ్తాల్ విజయ పాలశీతలీకరణ కేంద్రం మేనేజర్ కడ్తాల్ నుండి బదిలీపై వెళ్తున్నారు. ఈమేరకు శనివారం కడ్తాల్ మాజీ జడ్‌పిటిసి, ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్‌నాయక్, మాజీ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి, స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు మేనేజర్ రాధికను శాలువాలతో సత్కరించి వీడ్కోలు పలికారు. ఈసందర్భంగా ఆమె మిల్క్ చిల్లింగ్ కేంద్రం అభివృద్ధికి, చిరువ్యాపారుల ప్రయోజనార్థం గత ప్రభుత్వ హాయంలో చేపట్టిన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం పూర్తికి అందించిన సహకారాన్ని వారు కొనియాడారు. ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణమని, పనిచేసేచోట ప్రజలు మన్ననలు పొందాలని ఈ సందర్భంగా మేనేజర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, మాజీ ఉపసర్పంచ్ కడారి రామకృష్ణ, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, గురిగళ్ల రామచంద్రయ్య, గూద రాములు, రమేష్, నాగార్జున, డిడి శివాల్కర్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సర్వేకు మరోసారి అవకాశం

**– ఆమనగల్లు ఎంపిడిఓ కుసుమమాధూరి**



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 15):రాష్ట్ర ప్రభుత్వం అర్హులందరికి సంక్షేమ ఫలాలు అందించాలనే ఉద్దేశంతో చేపట్టిన సామాజిక, ఆర్థిక,విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే లో పాల్గొనని వారికి ప్రభుత్వం మరోసారి అవకాశం కల్పించిందని, అవకాశాన్ని వినియోగించుకోవాలని ఎంపీడీవో కుసుమ మాధురి సూచించారు. నేటి నుండి ఈనెల 28వ తేదీ వరకు సర్వే దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఆమె వివరించారు. సర్వేలో దరఖాస్తుల స్వీకరణకు మూడు పద్ధతులు అవలంబిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. అందులో భాగంగా ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు కాల్ చేసిన వారికి అభ్యర్ధుల ఫోన్‌నెంబర్‌ల ఆధారంగా ఎన్యుమరేటర్ల ద్వార సర్వే చేయడం, ఆన్‌లైన్ ద్వారా సర్వే ఫారంను డౌన్లోడ్ చేసుకొని దానిని పూర్తి చేసి ఎంపీడీవో కార్యాలయంలోని ప్రజాపాలన కేంద్రంలో సమర్పించడం లేదా దరఖాస్తు ఫారాన్ని నేరుగా ఎంపీడీవో కార్యాలయంలో సమర్పించే అవకాశం కల్పించినట్లు ఆమె వివరించారు. సర్వేలో పాల్గొనని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ కుసుమమాధూరి కోరారు.

## పదవీకాలం ఆరు నెలలు పొడిగింపు

**తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు సహకార బ్యాంక్ చైర్మన్ మర్రి నర్సింహారెడ్డి**



బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 15): భాగ్యనగర్ రైతు సేవ సొసైటీ యొక్క చైర్మన్ వైస్ చైర్మన్ డైరెక్టర్ లతో మరొక ఆరు నెలలు పొడిగించినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని భాగ్యనగర్ సొసైటీ చైర్మన్ మర్రి నర్సింహారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా రైతులకు నాయకులకు మండలానికి సంబంధించిన కోఆపరేటివ్ బ్యాంకు సభ్యులకు భారత రాష్ట్ర కమిటీ పార్టీ వివిధ పార్టీల నాయకులకు మాజీ మంత్రి శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డికి నా యొక్క కృతజ్ఞతలు అని నరసింహారెడ్డి తెలిపారు.

## దుండగులను కఠినంగా శిక్షించాలి

- మాదిగ జేఏసీ నియోజకవర్గ అద్యక్షులు కంబాలపల్లి భాస్కర్
- బుల్లెట్ బండి నడిపాడని.. దళిత యువకుడిపై దాడి
- మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిరసన



మంచాల, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 15) : తమిళనాడు రాష్ట్రంలోని శివగంగా జిల్లాలో అయ్యాస్వామి అనే దళిత యువకుడిపై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని మాదిగ జేఏసీ నియోజకవర్గ అద్యక్షులు కంబాలపల్లి భాస్కర్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం వచ్చి 77 ఏళ్లు అవుతున్నా ఇంకా దేశంలో ఎక్కడో ఒక చోట దళితుల మీద దాడులు జరుగుతూనే ఉన్నాయన్నారు. దేశం శాస్త్ర , సాంకేతిక రంగాల్లో మెరుపు వేగంతో దూసుకెళ్తున్నా..నేటికి గ్రామాల్లో దళితులపై అగ్రవర్ణాల ఆధిపత్యం ఇంకా కొనసాగుతూనే ఉందన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా దేశంలో దళితుల మీద దాడులకు పాల్పడకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ నియోజకవర్గ ఉపాధ్యక్షులు పల్లాటి యాదయ్య, నాయకులు ఏర్పుల శ్రీను, తిప్పాయిగూడ మాజీ సర్పంచ్ శివరాల పాండు, పంది వెంకటేష్, దంచుక భిక్షపతి, పల్లాటి శ్రీనివాస్, గ్యార కిషన్, మహేందర్, ఏర్పుల యాదయ్య, మంకు శ్రీను, శివకుమార్, గ్యార దేవేందర్, పొలమోని సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మానసిక ఆరోగ్యంపై అవగాహన సదస్సు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఫిబ్రవరి 15): గౌతమ్ ఫౌండేషన్, అయిస్టర్ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో శనివారం నేదునూరు ఉన్నత పాఠశాల, కేజీబీవీ పాఠశాల విద్యార్థులకు ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మానసిక ఆరోగ్య నిపుణురాలు పాల్‌రెడ్డి భవాని మాట్లాడుతూ... భారత దేశంలో మానసిక సమస్యల కారణంగా లక్ష మంది జనాభ 16.4 శాతం ఆత్మహత్యకు పాల్పడుతున్నారని అన్నారు. ఫౌండేషన్ ప్రధానకార్యదర్శి రవికాంత్ మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో విద్యార్థులు ప్రతి చిన్న విషయానికి మానసిక ఆందోళనకు గురవుతున్నారన్నారు.పరీక్షల సమయంలో ఒత్తిడికి లోనవుతున్న విద్యార్థులపై ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుదిమిని, శ్రీనివాస్ శర్మ, భార్గవి, ప్రతినిధి కిరణ్,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్ఎస్ఓ ఆధ్వర్యంలో విద్యార్థులకు టాలెంట్ టెస్ట్



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 15): ఆమనగల్లు పట్టణంలోని వాసవి ఫంక్షన్‌హాల్‌లో శనివారం తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ (టిఎస్ఎస్ఓ) ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎస్ఎస్సీ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నేత పాపిశెట్టి రాము హాజరై ప్రశ్నాపత్రాలు విడుదల చేసి విద్యార్థులకు అందించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ టాలెంట్ టెస్ట్ ద్వారా విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను బయటకు తీయడానికి దోహదపడుతుందని, భవిష్యత్తులో ఇది వారికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఎస్ఓ రాష్ట్ర కోఆర్డినేటర్ కర్రే సుదర్శన్, తెలంగాణ యూనియన్ ఫిలిం డాన్సర్ శంకర్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పిప్పళ్ళ శివశంకర్, స్థానిక నాయకులు శర్మ, శివలింగం, శ్రీరామ్, నరేష్, శ్రీశైలం మీసాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా బి సి ఇంటలెక్చువల్ ఫోరం కన్వీనర్ గా.. బొల్లంపల్లి ఆంజనేయులు



బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 15): రంగారెడ్డి జిల్లా బీసీ ఇంటలెక్చువల్ కన్వీనర్గా బొల్లంపల్లి ఆంజనేయులు నియమితులయ్యారు. బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ రంగారెడ్డి జిల్లా కన్వీనర్ గా నియమిస్తూ రిటైర్డ్ అయ్యే అధికారి చిరంజీవులు శనివారం ఆంజనేయులుకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చిరంజీవులు మాట్లాడుతూ... బీసీలు విద్యా, ఉద్యోగం, రాజకీయ ప్రాతినిధ్యం కోసం బీసీ ఇంటలెక్చువల్ ఫోరం పనిచేస్తుందని అన్నారు. బీసీల సమస్యలపై నిరంతరం పనిచేయడంతో పాటు బీసీల అస్తిత్వం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ రంగారెడ్డి జిల్లా జర్నలిస్టుల యూనియన్ మాజీ అధ్యక్షులు అనంతల శ్రీనివాస్, సోషల్ జస్టిస్ పార్టీ ఆఫ్ ఇండియా అధ్యక్షులు చమకూర రాజు, గోర శ్యామ్ పాల్గొన్నారు.

## విద్యార్థులు సృజనాత్మకపై దృష్టిసారించాలి

- ఎల్ ఐఎం సాఫ్ట్‌వేర్‌సంస్థ డైరెక్టర్ రాజశేఖర్
- విద్యార్థులకు బ్యాగులు,పరీక్ష ప్యాడ్లు అందజేత



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఫిబ్రవరి 15): విద్యార్థులు విద్యలో సృజనాత్మకతపై దృష్టి సారించాలని ల్యాబ్ ఇన్ఫర్మేటిక్ సాఫ్ట్‌వేర్ సంస్థ డైరెక్టర్ సూచించారు. శనివారం మండ ంలోని కందుకూరు బాలికల ఉన్నత పాఠశాలలో సంస్థ ప్రతినిధులతో కూడిన బృందం బ్యాగులు బ్యాగులు, పరీక్ష ప్యాడ్లు, జామెంట్రీ బాక్సులు అందించారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు కవిత, ప్రొపెసర్ జగన్, కృష్ణ, బాలికల విద్య ప్రత్యేక అధికారి సుజాత, సంస్థ సీనియర్ అధికారులు కీర్తి, శ్రీనివాస్ రెడ్డిలు మాట్లాడుతూ... భవిష్యత్‌లో విద్య, ఉపాధి రంగంలో వివరీత పోటి ఉంటుందని దానికి అనుగుణం విద్యార్థులు సిద్దంగా ఉండాలని సూచించారు. ప్రొపెసర్ జగన్ మాట్లాడుతూ.. చ దువుకు ధనిక,పేద అనేది అడ్డు రాదని, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఉన్నతంగా రాణిస్తారని అన్నారు. నేటి సమాజంలో ఎలాంటి ఒడిదుడుకులైన ఎదుర్కొనే తట్టుకునే శక్తి ప్రభుత్వ బడుల విద్యార్థులకే ఉందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులకు విలువైనా సామాగ్రిని అందించిన సంస్థకు కవిత పాఠశాల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కె.రాజశేఖర్, మాధవ్, మహీధర్, సతీష్, గోవింద్, అనిల్‌కుమార్, కీర్తి, ఉపాధ్యాయులు కవి,రచయిత కె.గోపాల్, లక్ష్మీదేవి, పుష్ప , చంద్రకళ, జ్యోతిలు పాల్గొన్నారు.

## సహకార సంఘం ద్వారా రైతులకు సేవ చేయడం అదృష్టం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఫిబ్రవరి 15): ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా రైతులు సేవా చేసా అదృష్టం భాగ్యం కలిగిందని సింగిల్ విండో డైరెక్టర్,డీసీసీ బ్యాంక్ డైరెక్టర్ పొట్టి ఆనంద్ అన్నారు. శనివారం ఆయన పత్రిక ప్రకటనలో తెలుపుతూ...కందుకూరు వ్యవసాయ సహకార సంఘంలో డైరెక్టర్‌గా నాపై నమ్మకంతో రైతులు ఎన్నుకున్నారని ఐదు సంవత్సరాలు పదవి కాలం పూర్తి చేసుకోవడం జరిందన్నారు. అదేవిధంగా డీసీసీ బ్యాంక్ డైరెక్టర్ సేవలు అందించానని ఆనంద్ తెలిపారు. సొసైటి అభివృద్ధికి రైతులు,స్థాకిక ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డికి, సొసైటీ చైర్మన్ వైస్ చైర్మన్, కార్యవర్గ సభ్యులకు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలపారు.సహాకార సంఘాలకు మరో 6 నెలలు పదవికాలం పొడిగించిన తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞలు తెలిపారు.

# బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్‌సేవాలాల్ మహారాజ్

## ఎన్ఆర్ఐ తుకారం ఆధ్వర్యంలో సేవాలాల్ 286వ జయంతి ఉత్సవాలు



బొంరాస్‌పేట్, ఫిబ్రవరి 15 (మేజర్ న్యూస్): బంజారాల ఆరాధ్యదైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలను శనివారం బొంరాస్‌పేట్ మండల కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. బొంరాస్‌పేట్ మండలంలోని గట్టేగాని తండాకు చెందిన ఎన్ఆర్ఐ తుకారాం, వంశీక్రిష్ణల ఆధ్వర్యంలో భారత్ పెట్రోల్ బంక్ సమీపంలో వారు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండలంలోని దరికింది, నర్యానాయక్, టేకులగడ్డ, గాజుల కుంట, భోజన గడ్డ, మదన్‌పల్లి, తెట్టెకుంట, లోతుకుంట తదితర తండాలకు చెందిన గిరిజనులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూజలు నిర్వహించి ఆయన సేవలను కొనియాడారు. గిరిజన సోదరులు భారీ ర్యాలీ నిర్వహించి డీజే సౌండ్స్ మధ్య భూ లక్ష్మమ్మ చౌరస్తాకు చేరుకొని సేవాలాల్ చిత్ర పటానికి గజవాలతో అలంకరించారు. ఈ సందర్భంగా వంశీక్రిష్ణ మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ గిరిజనుల అభ్యున్నతి కోసం ఎన్నో సేవలు చేశారని గుర్తు చేశారు. మండలంలో గిరిజనులు అత్యధికంగా ఉండటంతో ప్రభుత్వం బంజార భవన్ నిర్మాణాన్ని చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు, మండలంలోని వివిధ తండాలకు చెందిన గిరిజన సోదరులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.




54 బీ పేట్ 15: సేవాలాల్ మహారాజ్ జయంతిలో పాల్గొన్న ఎన్ఆర్ఐ తుకారాం, వంశీక్రిష్ణ, గిరిజన సోదరులు
55 బీ పేట్ 15: సేవాలాల్ జయంతిలో మాట్లాడుతున్న వంశీక్రిష్ణ

# గిరిజనుల సంక్షేమానికి సర్కారు కృషి

- శ్రీ సంత్ సేవాలాల్ గొప్ప సంఘసంస్కర్త
- తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి



పెద్దేముల్ మండల జైరాంతండాల్లో జరిగిన సేవాలాల్ మహారాజ్ జయంతి కార్యక్రమంలో పాల్గోన్న ఎమ్మెల్యే మనోహర్‌రోడ్డి, సబ్ కలెక్టర్ ఉమా శంకర్



పెద్దేముల్, మేజర్‌న్యూస్(పిబ్రవరి 15): గిరిజనుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. శనివారం పెద్దేముల్ మండల జైరాంతండాలో ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన 286వ శ్రీ సేవాలాల్ మహరాజ్ జయంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డితో పాటు తాండూరు సబ్‌కలెక్టర్ ఉమా శంకర్ పాల్గోన్నారు. సాంప్రదాయ బంజార వేషాదారణలో ఆట పాటలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు ప్రజా ప్రభుత్వంలో బంజార సోదరులకు పెద్ద పీఠ వేస్తు బంజార ఆరాధ్య దైవంగా కొలిచే సేవాలాల్ మహరాజ్ జయంతిని ప్రతి నియోజక వర్గంకు రూ. 2.84లక్షలు కేటాయించడం జరిగింద న్నారు. ఎమ్మెల్యే గెలచిన మెదటి సంవత్స రమే తాండూరులో బంజారా భవన్‌కు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. అతి త్వరలో బంజార భవన్ అందుబాటుల్లో వస్తుందన్నారు. సంత్ సేవాలాల్ మహరాజ్ యావత్తు బంజార సోదరులను ఏకతాటిపైకి తీసుకొచ్చిన గొప్ప మహనుభావు డన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధారాసింగ్, నారాయణరెడ్డి, గెమ్యానాయక్, ధన్‌సింగ్, శివరాంనాయక్, బాబుసింగ్, సుమిత్ర బాయి, ఆంజయ్య, ఉప్పరి రమేష్, జితేందర్‌రెడ్డి, శోభరాణ్ణి, రియాజ్, గోపాల్‌తో పాటు తదితరులు పాల్గోన్నారు.



ఖడ్గం పట్టిన ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

# పల్లి గూడ హనుమాన్ దేవాలయంలో అన్నదానం...

- ఈనెల 23 24 తేదీన శివలింగ ప్రతిష్టాపన
- హనుమాన్ దేవాలయ కమిటీ వెల్లడి



తాండూర్ రూరల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 15): తాండూరు మండల వరిధిలోని చంద్రవంచ గ్రామ పరిధిలో వెలసిన పల్లె కూడా హనుమాన్ దేవాలయంలో ప్రతి శనివారం హనుమాన్ మందిర కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు రవిశంకర్ పటేల్, ప్రభాకర్ రెడ్డి తెలిపారు ఈనెల 23,24 వ తేదీలలో శివలింగ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది ఇట్టి కార్యక్రమానికి ముఖ్యులు నిర్గుడి మల్లీనాత మహారాజ్ ఆధ్వర్యంలో ఘనంగా అక్కను శోభావతి అశోక్ దంపతులు పేర్కొన్నారు. అదేవిధంగా శివలింగ ప్రతిష్టాపనకు 10 గుంటల భూమిని విరాళంగా ఇచ్చినట్లు శోభవతి అశోక్ పేర్కొన్నారు.



## ఎల్లమ్మ దేవతను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే



కొడంగల్, ఫిబ్రవరి 15 (మేజర్ న్యూస్): కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి ఎల్లమ్మ దేవతను దర్శించుకున్నారు. కోరిన కోర్కెలు తీర్చే బండెల ఎల్లమ్మ జాతర ఉత్సవాల్లో భాగంగా శనివారం మున్సిపల్ రెండో వార్డు మాజీ కౌన్సిలర్ మధుసూదన్‌యాదవ్, మాజీ జడ్పీటీసీ కోట్ల మహిపాల్, మాజీ వైస్ ఎంపీపీ శేరి నారాయణరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, రాహుల్‌యాదవ్, ఎరన్‌పల్లి శ్రీనివాస్, భీములు, నరేశ్‌గౌడ్ తదితరులతో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాడి పంటలు బాగా పండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మొక్కులు తీర్చుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు.

# గ్రీన్ ఇండియా ఛాలెంజ్ వృక్షార్చన పోస్టర్ ఆవిష్కరణ



కొడంగల్, ఫిబ్రవరి 15 (మేజర్‌న్యూస్): ఈ నెల 17న మాజీ సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా హరిత సేన జిల్లా ఇంచార్జ్ ఎరన్‌పల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి శనివారం గ్రీన్ ఇండియా ఛాలెంజ్ వృక్షార్చన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 17న మాజీ సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ రూపకర్త, మాజీ రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్ పిలుపు మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హరిత తెలంగాణగా యావత్ ప్రపంచానికి ఆదర్శంగా నిలిపిన మాజీ సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా ప్రతీ ఒక్కరూ 3 మొక్కల చొప్పున నాటి మేము సైతం అంటూ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ రెండో వార్డు మాజీ కౌన్సిలర్ మధుసూదన్‌యాదవ్, విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ కోట్ల మహిపాల్, మాజీ వైస్ ఎంపీపీ శేరి నారాయణరెడ్డి, నరేశ్‌గౌడ్, భీములు, సోమ్‌నాథ్, రవిగౌడ్, టి.మల్లేశ్, రాములు, మల్లేశ్‌గౌడ్, హకీమ్ తదితరులు పాల్గొన్నారు.

# బషీరాబాద్ ఎంఈఓగా బాధ్యతలు స్వీకరించిన జిహెచ్ఎం రాములు



బషీరాబాద్ మేజర్ న్యూస్:, (ఫిబ్రవరి 15): బషీరాబాద్ ఎంఈఓగా బాధ్యతలు స్వీకరించిన జిహెచ్ఎం రాములు పిఆర్టియు టీఎస్ మండల శాఖ తరఫున మంతటి జిహెచ్ఎం దూస రాములు కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బషీరాబాద్ పిఆర్టియు నాయకులు మాట్లాడుతూ మీ నాయకత్వంలో మండలంలోని విద్యారంగం మరింత అభివృద్ధి చెందాలని, ఉపాధ్యాయులకు విద్యార్థులకు ఉత్తమ సేవలు అందించాలని ఆకాంక్షిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు మండల శాఖ అధ్యక్షులు కె.నర్సింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం.రవిందర్ అభినందనాలు తెలిపారు.

